నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 26 డిసెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 65

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బ.ఏకాదశి రా.11.17 వరకు, స్వాతి సా.5.28, వర్జ్యం రా.12.09 నుంచి 1.54 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.00 నుంచి 11.48 వరకు తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు

### బీజేపీ ప్రభుత్వాల అభివృద్ధిని

# ఇతరులతో పోల్చొద్దు



6 లో

● కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన ● రెండు నదుల నీటిని ప్రాజెక్టు నమూనాలో పోసిన మోదీ ● నదుల అనుసంధానం ద్వారా లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి ● మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో శంకుస్థాపన కార్యక్రమం ● మధ్యప్రదేశ్‌లో ప్రధాని మోడీ పర్యటన

బీజేపీ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని ఇతర పార్టీల పాలనతో పోల్చవద్దని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ బుధవారం మధ్యప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఖజురహోలో జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిందని తెలిపారు.

### ఢిల్లీలో సీఎం చంద్రబాబు

# బిజీ బిజీ



2 లో

ఢిల్లీ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా ఉన్నారు.. బుధవారం ఉదయం సదైవ్ అటల్ దగ్గర మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి చంద్రబాబు నివాళులర్పించారు.. అనంతరం ఎన్డీఏ సమావేశంలో పాల్గొన్నారు. ఆ తర్వాత కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యారు.

### 8న ఏపీకి

# మోడీ రాక



2 లో

● జనవరి 8న ఉత్తరాంధ్రలో పర్యటన ● రూ.85 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

## ఘనంగా వాజ్‌పేయ్ శతజయంతి వేడుకలు

● వాజ్‌పేయ్‌కి నేతలు ఘన నివాళులు ● సేవలను గుర్తు చేసుకున్న నేతలు ● సదైవ్ అటల్ స్మారకం వద్ద నివాళులర్పించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ● కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు

వివరాలు-6లో



### మెదక్ చర్చితో విడదీయరాని

# అనుబంధం



3 లో

● మెదక్ చర్చి 100 సంవత్సరాల వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ● చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు ● మెదక్ చర్చిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మెదక్ చర్చితో తనకు విడదీయరాన్ని అనుబంధం ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ సిఎస్ఐలో జరిగిన క్రిస్టమస్ వేడుకలు చర్చి ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన శతాబ్ది వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### నిధుల కేటాయింపు

# వేగవంతం చేయండి

● ప్రధాని మోడీ ఏపీ సీఎం చంద్రబాబు భేటీ ● ఏపీ కీలక ప్రాజెక్టులకు నిధుల అంశంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై చర్చ ● కేంద్ర బడ్జెట్‌లో రాష్టానికి ప్రాధాన్యం ఇవ్వాలని బాబు వినతి ● రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి

దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. బుధవారం సాయంత్రం ప్రధాని మోదీతో భేటీ అయిన చంద్రబాబు పలు కీలక అంశాలపై చర్చించారు.



6 లో

## అంతా ఇంతే!




ఈసారి కూటమి మరింత పటిష్ట వంతంగా ఉంటుందా సార్

### సుపరిపాలన అందించిన

# వాజ్ పేయ్



3 లో

● వాజ్ పేయ్ జయంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ● సిద్ధాంతాల కట్టుబడి రాజకీయాలు నడిపిన నేత వాజ్ పేయ్ ● భారతీయ జనతా పార్టీని గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్లిన నేత ● ఈ తరం నాయకులు దివంగత ప్రధాని వాజ్ పేయ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి ● కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

### బీసీ ఉద్యమంలో పద్మశాలీలు

# కీలకం కావాలి



3 లో

బీసీ ఉద్యమంలో పద్మశాలీలు కీలకం కావాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మియాపూర్ లో గల నరేన్ గార్డెన్స్ లో బుధవారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ పద్మశాలి మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ రమణ మాట్లాడుతూ తెలంగాణ తొలి విడత మలి విడత ఉద్యమాలలో పద్మశాలీల పాత్ర కీలకంగా ఉందన్నారు.

● తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమం జరిగే అవకాశం ఉంది ● తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పద్మశాలీలు ● ఎమ్మెల్సీ ఎల్ రమణ ● పద్మశాలీల అభివృద్ధి కోసం కృషి చేస్తా ● బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చాగండ్ల నరేంద్రనాథ్

### ఏపీ సీఎస్‌గా

# సాయి ప్రసాద్?

● ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం ● అధికారిక వర్గాల్లో చర్చ

ఏపీకి కొత్త సీఎస్ దాదాపు ఖరారయ్యారు. నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకం పై సీఎం చంద్రబాబు ఇప్పటికే కసరత్తు పూర్తి చేసారు. ప్రస్తుత సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్‌కు పొడిగించిన పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగుస్తోంది.



2 లో



## హైకోర్టులో పేరుకుపోతున్న కేసుల సంఖ్య

● రాజ్యసభలో చెప్పిన లెక్కలే ఇందుకు సాక్ష్యం
● ఎంపీ పరిమల్ నత్వానీ అడిగిన ప్రశ్నకు న్యాయశాఖ ఇచ్చిన వివరాలివి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పేరుకుపోతున్న కేసుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. రాజ్యసభలో చెప్పిన లెక్కలే ఇందుకు సాక్ష్యం. ఏపీ నుంచి రాజ్యసభకు ఎంపికైన వైసీపీ ఎంపీ పరిమల్ నత్వానీ అడిగిన లిఖిత పూర్వక ప్రశ్నకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి చెప్పిన సమాధానం కక్షిదారులను మరింత కలవరపరుస్తోంది.
ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 2,47,097 కేసులు పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, సబార్డినేట్ కోర్టులలో 9,04,462 కేసులు పెండింగ్ లో ఉన్నాయి. రాజ్యసభ సభ్యుడు పరిమల్ నత్వానీ లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ డిసెంబర్ 19, 2024న రాజ్యసభలో ఈ విషయాన్ని చెప్పారు.
సభలో ప్రవేశపెట్టిన మంత్రి ప్రకటన ప్రకారం, భారత సుప్రీంకోర్టులో మొత్తం 82,640 కేసులు పెండింగ్లో ఉన్నాయి. దేశంలోని హైకోర్టులలో 61,80,878 కేసులు పెండింగ్లో ఉన్నాయి. దేశంలోని జిల్లా, సబార్డినేట్ కోర్టులలో 4,62,34,646 కేసులు పెండింగ్లో ఉన్నాయి.
మంత్రి ప్రకటన ప్రకారం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంజూరు చేయబడిన 37 న్యాయమూర్తుల పోస్టులకు గాను మొత్తం 08 న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని జిల్లా, సబార్డినేట్ కోర్టులలో మంజూరు చేయబడిన 623 పోస్టులకు గాను 59 న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దేశంలోని మొత్తం 1,122 న్యాయమూర్తులకు గాను మొత్తం 368 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దేశంలోని జిల్లా, సబార్డినేట్ కోర్టులలో మొత్తం 25,741 న్యాయమూర్తుల పోస్టులకు 5,262 పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి తెలిపారు. భారత సుప్రీంకోర్టులో 34 మంది న్యాయమూర్తుల మంజూరు సంఖ్యకు గాను ఒకే ఒక న్యాయమూర్తి పోస్టు ఖాళీగా ఉంది.

# ఢిల్లీలో సీఎం చంద్రబాబు బిజీ బిజీ

ఎన్డీఏ నేతల కీలక సమావేశం హాజరైన సీఎం చంద్రబాబు..



న్యూఢిల్లీః ఢిల్లీ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా ఉన్నారు.. బుధవారం ఉదయం సదైవ్ అటల్ దగ్గర మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి చంద్రబాబు నివాళులర్పించారు.. అనంతరం ఎన్డీఏ సమావేశంలో పాల్గొన్నారు.. ఆ తర్వాత కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యారు.
మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) నేతలు సమావేశమయ్యారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీఏ నేతల సమావేశం జరిగింది. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, అమిత్‌షా అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, జేడీ-యూ నేత, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్, అలాగే జేడీ (ఎస్) నేత, కేంద్ర మంత్రి హెచ్‌డి కుమారస్వామి సహా ఎన్డీఏ పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశం ఎజెండాపై అధికారికంగా ఎలాంటి సమాచారం లేకపోయినా, సుపరిపాలన, రాజకీయ అంశాలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.. అయితే.. పార్లమెంట్ సమావేశాలలో ఎన్డీఏ పక్షాల సమన్వయంతో పాటు, రాజ్యాంగంపై ఉభయసభల్లో జరిగిన చర్చపై ఈ సమావేశంలో చర్చించారు.
అమిత్ షా వ్యాఖ్యలు.. జమిలి ఎన్నికలపై..
అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని.. దీనిపై ఎన్డీఏ పక్షాలు ఎదురుదాడి చేయాలని బీజేపీ కోరుతోంది. దీనిపై వ్యూహాన్ని రచించేందుకు ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.. జమిలి





ఎన్నికల బిల్లు, ఎన్నికల సంఘం తీసుకు వచ్చిన నూతన సంస్కరణలపై సైతం చర్చించినట్లు సమాచారం. జనవరి 8వ తేదీన జమిలి ఎన్నికలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ తొలి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఎన్డీఏ మిత్రపక్షాలు చర్చించినట్లు తెలుస్తోంది.. అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుతో పాటు భవిష్యత్‌లో ఈ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం పై ఎన్డీఏ సమావేశంలో చర్చించామని టీడీపీ ఎంపీ లావు కృష్ణ దేవరాయలు అన్నారు. ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలని బీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న దిశ మీటింగ్‌లను ఉపయోగించుకుని ఎంపీలు తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సమావేశంలో చర్చించినట్టు కృష్ణదేవరాయలు తెలిపారు.

# ఏపీకి మోడీ రాక

● జనవరి 8న ఉత్తరాంధ్రలో పర్యటన
● రూ.85 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాని మోదీ ఏపీ రానున్నారు. జనవరి 8న ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారు అయ్యింది. అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్. టీ.పీ.సీ, ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లి లో మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. వాస్తవానికి నవంబరులోనే ప్రధాని వీటికి శంకుస్థాపన చేస్తారని అంతా భావించారు. అందుకు నవంబర్ 29న ప్రధాని మోదీ పర్యటనను ఫిక్స్ చేశారు. విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో లక్ష మందితో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేశారు. కానీ తుఫాన్ కారణంగా వాయిదా వేశారు. ఇప్పుడు తాజాగా జనవరి 8న ప్రధాని మోదీ అనకాపల్లి జిల్లా పర్యటన ఖాయమైంది. అధికారికంగా తొలిసారి ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారిక కార్యక్రమాల్లో ప్రధాని మోదీ పాల్గొనడం ఇదే తొలిసారి. దేశానికి మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు మోది. ఏపీలో కూటమి ప్రభుత్వం రావడంతో సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి మోడీ హాజరయ్యారు.

# సహకార రంగ అభివృద్ధికి ప్రణాళిక

● పాడి పరిశ్రమ, మత్స్య సంపద వృద్ధికి సహకార వ్యవస్థతో బలోపేతం
● సహకారం-తో-సంవృద్ధి కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో సహకార రంగ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 10,212 నూతన బహుళ ప్రయోజన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు మరియు మత్స్యకార సహకార సంఘాలను 2023 నుండి రిజిస్టర్ అయ్యి నడపబడుతున్నందున ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహించారు. బుధవారం తాడేపల్లి పంచాయతీరాజ్ కార్యాలయంలో జరిగిన సహకారం-తో-సంవృద్ధి కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.
దేశ వ్యాప్తంగా జరిగే కార్యక్రమానికి కేంద్ర సహకార శాఖామాత్యులు ఢిల్లిలో అధ్యక్షత వహించిన కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో తాడేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పాడి పరిశ్రమ, మత్స్య సంపద వృద్ధికి సహకార వ్యవస్థతో బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 932 మహిళా డేయిరీ సహకార సంఘాలు నడపబడుతున్నాయని, వీటి ద్వారా రోజుకు ప్రస్తుతం 1,60,000 లీటర్ల పాలు సేకరించి డెయిరి ఏజెన్సీలకు సరఫరా జరుగుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా 45,000 కుటుంబాలకు లబ్ధి చేకురుతోందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి, సహకార వ్యవస్థ ద్వారా కొత్తగా ఏర్పడిన సొసైటీలకు మద్దతుగా లాభదాయకమైన ధరను పొందడానికి పాల పరీక్ష యంత్రాలు మరియు శీతలీకరణ సౌకర్యాలను కల్పిస్తోందన్నారు.
అదే విధంగా సొసైటీల సభ్యులను సహకార సూత్రాలు మరియు ఆచరణీయ మార్గాల్లో పాల వ్యాపారం నిర్వహణపై శిక్షణ మరియు సామర్థ్య పెంపుదల దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
పశుగ్రాసం పెంపకం దారులు మరియు పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూర్చుకునేందుకు రాష్ట్రంలో ఫాదర్ ప్లస్ లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సహకార సంఘాలకు నగదు ఉపసంహరణ పరిమితిని సంవత్సరానికి రూ..1 కోటి నుండి 3 కోట్లకు పెంచామన్నారు. దేశ వ్యాప్తంగా పాల సేకరణలో 4వ స్థానంలో ఉన్న మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి



చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పాడి రైతులకు, పాల సంఘాలకు, మత్స్యకార సంఘాలకు ప్రశంసా పత్రాలను మంత్రి అచ్చెన్నాయుడు అందచేశారు. మత్స్య పరిశ్రమలో 2,400 ప్రాదమిక సహకార సంఘాలు 3 లక్షల మందికి చేదోడుగా నిలిచాయని, ఈ సంఘ సభ్యులకు బోట్లు, వలలు మరియు చేప పిల్లలు పంపిణీ చేస్తూ వారి ఆర్థిక వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సహకార సంఘాలకు మేలు చేకూర్చే చర్యలు చేపట్టిందని, సహకార సంఘాలకు ఆదాయ పన్ను ను 30% నుండి 15% కు కుదించడం ద్వారా అధిక లాభాల బాటలో పయనించేందుకు మార్గం సుగమం అయిందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి ఎమ్.ఎమ్.నాయక్, డైరెక్టర్ దామోదర నాయుడు, మత్స్య శాఖ కమీషనర్ డోలా శంకర్, ఆప్కాబ్ సీజీఎమ్ వెంకటరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

బీజేపీలోకి విశాఖ డెయిరి చైర్మన్ ఆడారి ఆనంద్, తొమ్మిదిమంది డైరెక్టర్లు



విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ : విశాఖ డెయిరీ అధినేత ఆడారి ఆనంద్ బీజేపీలో చేరారు . ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్ర ఎంపీ పురందేశ్వరి. ఆడారితోపాటు విశాఖ డెయిరి కి చెందిన తొమ్మిదిమంది డైరెక్టర్లు , యలమంచిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పి.రమణి కుమారి ... బీజేపీలో చేరారు. ఆడారి ఆనంద్ కు రమణి కుమారి స్వయానా సోదరి. బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ డైరెక్టర్లలో శరగడం వరాహ వెంకట శంకర్రావు, శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య ,దాడి పవన్ కుమార్, ఆరంగి రమణబాబు, చిటికెల రాజకుమారి , రెడ్డి రామకృష్ణ , సుందరపు ఈశ్వర్ , పరదేశి గంగాధర్ ఉన్నారు. వీరంతా ఉత్తరాంధ్రలో మంచి పట్టున్న నాయకులే. ప్రధాని నరేంద్రమోదీ అభివృద్ధి పట్ల ఆకర్షితుడినై బీజేపీలో చేరామని , దేశం - రాష్ట్రం అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు ఆడారి ఆనంద్ కుమార్ . మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ 2047 కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని చెప్పారు. తనకు సహకరించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎంపీ సీఎం రమేష్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, బీజేపీ విశాఖ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రకి ఆడారి ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు . రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సేవా తత్పరులైన ఆడారి తులసీరావు కుటుంబం రాక పార్టీకి కొండంత అండన్నారు పురందేశ్వరి. మోదీ నాయకత్వాన్ని బలపరిచేవారితో కలిసి సాగుతామని ... ఆడారి చేరిక సందర్భంగా ఆమె చెప్పారు.

## జగన్మాత నామస్మరణతో ప్రతిధ్వనిస్తోన్న

# ఇంద్రకీలాద్రి

● భవానీలతో కిటకిటలాడుతున్న విజయవాడ
● భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చేతిలో దీపారాధలు, తలపై ఇరుముడులు, మెడలో దండలు, వంటిపై ఎర్రటి వస్త్రాలతో ఓ పద్ధతి ప్రకారం నడుస్తూ వాళ్లు వస్తుంటే కనులారా చూడాల్సిందే. జై భవానీ. జై, జై భవానీ.. అంటూ వాళ్లు చేస్తున్న జగన్మాత నామ స్మరణ విన్న వారందరూ ఎక్కడికక్కడ ఆగి వినాల్సిందే. డిసెంబర్ 25న విజయవాడ వీధుల్లో కనిపిస్తున్న దృశ్యాలివి. ఎక్కడెక్కడి నుంచో వస్తున్న భవానీలతో బెజవాడ కిటకిటలాడుతోంది. ఇంద్రకీలాద్రి జగన్మాత నామస్మరణతో మార్మోగుతోంది.
దీక్ష విరమణకు డిసెంబర్ 25 చివరి రోజు కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భవానీలు తరలివస్తున్నారు. దీంతో విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై విపరీతమైన రద్దీ నెలకొంది. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. అన్ని క్యూ లైన్లలోనూ ఉచితంగానే దుర్గమ్మ దర్శనానికి అనుమతిస్తున్నారు. అమ్మవారి దర్శనానికి సుమారు మూడుగంటల వరకు సమయం పడుతోంది. జగన్మాత నామస్మరణతో ఇంద్రకీలాద్రి ప్రతిధ్వనిస్తోంది.

# సీఎస్‌గా సాయి ప్రసాద్?

● ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం ● అధికారిక వర్గాల్లో చర్చ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీకి కొత్త సీఎస్ దాదాపు ఖరారయ్యారు. నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకం పై సీఎం చంద్రబాబు ఇప్పటికే కసరత్తు పూర్తి చేసారు. ప్రస్తుత సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్‌కు పొడిగించిన పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగుస్తోంది. నీరభ్ కు ముఖ్యమంత్రి మరో కీలక బాధ్యతలు అప్ప గించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సీఎస్ గా ఎంపిక వేళ పలువురు సీనియర్ల పేర్లు రేసులోకి వచ్చాయి. కానీ, సీనియారిటీ ప్రాతిపదికన సాయి ప్రసాద్‌కే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలు స్తోంది. ఒకటి రెండు రోజుల్లోనే అధికారికంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.
చంద్రబాబు కసరత్తు ఏపీకి కొత్త సీఎస్ నియామకం పైన చంద్రబాబు అధికారికంగా నిర్ణయం వెల్లడించాల్సి ఉంది. ప్రస్తుత సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ తరువాత సీనియార్టీ మేరకు ఎనిమిది మంది ఐఏఎస్ జాబి తా లో ఉన్నారు. సీనియార్టీ లో శ్రీలక్ష్మీ ముందు వరుసలో ఉన్నా.. ప్రస్తుతం పోస్టింగ్ ఇవ్వక పోవ టం తో సీఎస్ గా ఛాన్స్ కనిపించటం లేదు. ఇక, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంత రాము, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఇతర సర్వీసుల్లో ఉన్న సుమిత దావ్రా, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఉన్నారు. రేసులో సీనియర్లు శ్రీలక్ష్మీతో పాటుగా అజయ్ జైన్ కు అవకాశాలు లేవని ప్రభుత్వ వర్గాల సమాచారం. కేంద్ర సర్వీసు ల్లో ఉన్న సుమిత దావ్రా ఏపీకి వచ్చేందుకు సుముఖంగా లేరు. దీంతో, ఇప్పుడు 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారులుగా ఉన్న సాయిప్రసాద్, ఆర్పీ సిసోదియా తో పాటుగా 1992 బ్యాచ్ కు చెంది న విజయానంద్, బుడితి రాజశేఖర్ రేసులో ఉన్నారు. విజయానంద్ వచ్చే ఏడాది నవంబర్‌లో పదవీ విరమణ చేయనుండగా, సాయిప్రసాద్ 2026 మే లో, ఆర్పీ సిసోదియా 2028 జనవరిలో రిటైర్ కానున్నారు. ఈ లెక్కన ముందుగా పదవీ విరమణ చేసే వారి జాబితాలో విజయానంద్ ఉండటంతో పాటుగా ప్రభుత్వ సమీకరణాల మేరకు ఆయనకే సీఎస్ గా ఛాన్స్ దక్కుతుందని చర్చ సాగుతోంది. కానీ, సడన్ గా చంద్రబాబు మరో పేరు పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు.



సాయి ప్రసాద్ కే ఛాన్స్..? : ఐఏఎస్ సాయిప్రసాద్‌ను నూతన సీఎస్ గా ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. 2014 లో నాడు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర సర్వీసుల్లో ఉన్న సాయి ప్రసాద్ ను ఏరి కోరి తన పేషీకి తెప్పించుకున్నారు. 2014-19 వరకు సీఎం పేషీలో కీలకంగా వ్యవహరించారు. ఆ తరువాత జగన్ హయాంలో కూడా సీసీఎల్ఏ, రెవెన్యూ స్పెషల్ సీఎస్ గా రెండు బాధ్యతలూ నిర్వహించారు. తొలి నుంచి సాయి ప్రసాద్ పని తీరు పైన నమ్మకం ఉండటంతో.. ప్రస్తుత పరిస్థితుల్లో సాయి ప్రసాద్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతు న్నట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లోనే ఏపీ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకం పైన అధికారికంగా నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

# మరో ఐపీఎస్ అధికారిపై ఏసీబీ కేసు

ఫైర్ డిపార్టుమెంట్‌లో ఎన్‌ఓసీలు ఇచ్చే సమయంలో అవినీతికి పాల్పడిన ఆరోపణలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐపీఎస్ అధికారుల్లో వణుకు మొదలైంది. కొంత మంది ఐపీఎస్ అధికారులపై కన్నెర్ర చేసింది. గతంలో ఎన్నడు లేని విధంగా కేసుల నమోదు పర్వానికి తెరలేపింది. జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, ప్రతిపక్షంలో ఉండగా తమను ఇబ్బంది. పెట్టారనే కారణాలతో సీనియర్ ఐపీఎస్ అధికారులను వెంటాడుతోంది.
ముంబాయి సినీ నటి కాదంబరి జెత్వానీ కేసులో ఇప్పటికే ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం తాజాగా మరో సీనియర్ ఐపీఎస్ అధికారిపై గురి పెట్టారు. సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ పై ఏసీబీ కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వంలో ఫైర్ శాఖ డీజీగాను, సీఐడీ చీఫ్ గా ఉండగా నిధులు దుర్వినియోగం చేశారని ఏసీబీ కేసు నమోదు చేశారు. సంజయ్ తన హోదాను అడ్డం పెట్టుకొని రూ. 1.75 కోట్ల వరకు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫైర్ డిపార్ట్మెంట్ ఎన్ఓసీ పత్రాలను జారీ చేసేందుకు అగ్ని - ఎన్వోసి వెబ్ సైట్, మొబైల్ యాప్ డెవలప్మెంట్, దాని నిర్వహణ, దాదాపు 150 ల్యాబ్ ట్యాబ్ల సరఫరాకు సంబంధించిన కాంట్రాక్టు వంటి వాటిని సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్ కు ఇచ్చారని, సీఐడీ లో ఉండగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సులు నిర్వహణ కాంట్రాక్టును క్రిత్యప్ టెక్నాలజీస్లకు నిబంధనలకు విరుద్ధంగా కట్టబెట్టారని, మోసపూరితంగా బిల్లులు చెల్లించి, ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కలిగించారని ఏసీబీ తేల్చినట్లు తెలిసింది.
దీనితో ఆయనపై కేసు నమోదు చేశారు. ఏసీబీ చట్టంలోని 13(1) (ఏ) రెడ్విత్ 13(2), సెక్షన్ 7తో పాటు ఐపీసీలోని 409, 420, 477ఏ, 120బీ వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ఏ2గాను, క్రితయప్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ను ఏ3గాను ఏసీబీ చేర్చింది. వీరితో పాటు మరి కొందరిని కూడా ఈ కేసులో నిందితులుగా చేర్చే అవకాశం ఉందనే చర్చ ఉంది.

# బీసీల పట్ల జగన్ రెడ్డిలా కాదు..

● చంద్రబాబు బీసీల పక్షపాతి ● బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత

మంగళగిరి : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత మాట్లాడుతూ...బీసీల ఫెడరేషన్ లు ఏర్పాటు చేసిన ఘనత అన్న నందమూరి తారక రామారావుది. నందమూరి తారక రామారావు పార్టీ పెట్టి బీసీలకు పెద్దపీట వేశారు. అన్న నందమూరి తారక రామారావు బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఎన్టీరామారావును స్ఫూర్తిగా తీసుకొని చంద్రబాబు నాయుడు కూడా బీసీలకు పెద్దపీట వేశారు. జగన్ అధికారంలోకి రాక ముందు నా బీసీలు, నా బీసీలు అని గొంతు చించుకొని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత రంగులు మార్చాడు. జగన్ వస్తే జాబ్ వస్తుందని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత యువతను మోసం చేశాడు. జగన్ తన హయాంలో నా బీసీలు అని చెబుతూ హాస్టళ్లలో కనీస నిర్వహణ కోసం నిధులు ఇవ్వలేదు. చంద్రబాబు బీసీలను అక్కున చేర్చుకున్నారు. నా బీసీలు అని చెప్పిన వైసీపీ హాస్టల్ విద్యార్థులకు మినిమం మెయింటెనెన్స్ కూడా ఇవ్వలేదు. జగన్ ది అసమర్థ పాలన అయితే.. చంద్రబాబుది కార్యాచరణ పాలన.
జగన్ కార్పొరేషన్ లు ఏర్పాటు చేశారు గానీ ఆ కార్పొరేషన్ కార్యాలయాల్లో కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు. మేం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ లకు నిధులు, విధులు కేటాయించాం.
ప్రతి ఒక్కరిని వ్యాపారవేత్తలుగా తయారు చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సీడ్ యాప్ ద్వారా పది వేల మందికి ఉపాధి చూపించబోతున్నాం. పౌల్ట్రీ, సీఫారమ్స్, మెడికల్ స్టోర్స్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్స్ లలో యువతకు ట్రైనింగ్ ఇచ్చి వారు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ కూడా ప్రభుత్వమే చేసే విధంగా ప్రణాళిక రచించాం. దీంతో పది వేల మందికి లబ్ధి చేకూరనుంది. ఈ కార్యక్రమం జనవరి నుంచి మొదలుకానుంది. సీప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి తో ఈ విషయాలను చర్చించాం. సెంచీరియన్ యూనివర్శిటీవారి వద్ద నుండి సూచనలు, సలహాలు తీసుకున్నాం. స్థానిక ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ పై కూడా చర్చించాం. ఇదొక మంచి ప్రభుత్వం అనడానికి మేం చేసిన మంచి పనులే నిదర్శనం. ఎన్డీయే చెప్పిన మాట నిలబెట్టుకుంది. మెగా డిఎస్సీపై తొలి సంతకం చేస్తామన్నాం, చేశాం. ఉచిత ఇసుక అన్నాం ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నాం. ప్రారంభించాం. జగన్ భూ చట్టాన్ని రద్దు చేస్తామన్నాం. చేశాం. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.
నామినేటెడ్ పదవుల్లో బీసీలకు కేటాయించే 34 శాతాన్ని వైసీపీ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించింది. బీసీలు రాజకీయంగా ఎదగకూడదనేదే జగన్ ధ్యేయం. చంద్రబాబు, బీసీ మినిస్టర్ లతో సమావేశం ఏర్పాటు చేసి బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు పరచే విషయంపై కార్యాచరణ చేపట్టడంపై కూడా చర్చించాం. బీసీలకు 39,700 కోట్లు నిధులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం. గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేసింది. కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు కానీ కార్పొరేషన్లలో కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకుండా చేశారు. టీడీపీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నిధులు విధులు కేటాయించింది. ఈ ఆరు నెలల కాలంలోనే బీసీలకు పెద్దపీట వేశాం. మహాత్ముడు జ్యోతిరావు పూలే బీసీలకు దేవుడు లాంటివాడు. మహాత్మ జ్యోతిరావుపూలే పేరుతో స్కూళ్లు, హాస్టళ్లు పెట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా 107 స్కూళ్లు ఉంటే 105 స్కూళ్లను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే తీసుకొచ్చాం. 2014-19లో రాష్ట్రం విడిపోయి అప్పుల్లో ఉన్నప్పటికి బడుగు, బలహీన వర్గ ప్రజల పిల్లలు చదువుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యం. కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు ఉండాలన్నదే చంద్రబాబు ఉద్దేశం.
అనేక చోట్ల హాస్టళ్లను ఏర్పాటు చేసి వారికి మంచి విద్యనందిస్తున్నాం. గత ప్రభుత్వం రంగులు మార్చుకోవడానికి, పేర్లు మార్చుకోవడానికే సరిపోయింది. బీసీ బిడ్డలు చదువుకోవడం కూడా వైసీపీ నాయకులకు ఇష్టంలేదు. టీడీపీ హయాంలో నిర్మాణాలు చేపట్టిన స్కూల్ భవనాలు వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అసంతృప్తిగా ఉన్నాయని రివ్యూ మీటింగ్ పెట్టి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం. వెంటనే ఆ స్కూళ్లను పూర్తి చేసేందుకు రూ. 85 వేల కోట్ల నిధులు కేటాయించారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం బీసీ హాస్టళ్ల పరిస్థితిని దారుణంగా మార్చింది. మెయింటెనెన్స్ నిధులు లేక పిల్లలు చాలా ఇబ్బందులు పడ్డారు. రన్నింగ్ వాటర్ లేక వాష్ రూమ్స్ సరిగ్గా లేక, లైట్లు, ఫ్యాన్లు సరిగా లేక, బిల్డింగ్ లీకేజీలతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లగా అందుకు కూడా నిధులు కేటాయించారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు డైట్ బిల్ కోసం బడ్జెట్ కంటే అదనంగా రూ. 45 కోట్ల నిధులు కేటాయించారు. వైసీపీ ప్రభుత్వం డైట్



చార్జీలను కూడా పెండింగ్ పెట్టి పోయింది. దీన్ని కూడా ఇటీవల చంద్రబాబు నిధులను విడుదల చేశారు. రూ. 135 కోట్లు డైట్ ఛార్జీలకు కేటాయించారు. ఇంకా రూ. 45 కోట్ల 55 లక్షలు ఇవ్వడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా ఆపేసింది. చంద్రబాబు బడ్జెట్ లో రూ.11 కోట్లు కేటాయించగా అదనంగా 21 కోటి 60 లక్షలు మంజూరు చేశారు. వైసీపీ హయాంలో ట్యూటర్లకు జీతాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు, ట్యూటర్లు పడుతున్న ఇబ్బందులను కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లాం.
అందుకు కూడా ఆయన అదనంగా రూ.3 కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు కేటాయించారు. బిసి వేల్ఫేర్ ద్వారా 6 వేల మంది విద్యార్థులు డిఎస్సీ కోచింగ్ తీసుకుంటున్నారు. సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ ను కూడా ప్రారంభించాం. వంద మంది సివిల్ సర్వీస్ కోచింగ్ తీసుకుంటున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్ ప్రిన్యూర్ ను తయారు చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం. మహిళా పక్షపాతి చంద్రబాబు. ఇడబ్ల్యుఎస్ తరవున 175 నియోజకవర్గాల్లో 80 వేల మందికి ఉచిత శిక్షణ ఇస్తూ వారికి కుట్టు మిషన్లు కూడా ఇవ్వబోతున్నాం. మహిళల్లో ఎంపోర్ మెంట్ తయారు కావాలి. వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నదే చంద్రబాబు అభిలాష. ఈ బడ్జెట్ లోనే ఈ పనులన్నీ చేయదలిచాం. పౌల్ట్రీ, పాడిపరిశ్రమ అభివృద్ధికి బడ్జెట్ లో నిధులు కేటాయించడం జరిగింది. ఎవరైనా వ్యాపారం చేయదలచుకున్నవారికి ఎంఎస్ ఎంఈ ద్వారా సబ్సిడీ లోన్లు ఇస్తూ వారిని ప్రోత్సహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. వెయ్యి జనరిక్ మెడికల్ షాపులు విడుదల చేస్తున్నాం. పౌల్ట్రీ ఫామ్లు, షీ ఫామ్ లు ఏర్పాటు చేసి బీసీలను అన్ని విధాల ఆదుకుంటున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత వివరించారు.

# సంక్రాంతి తర్వాత ప్రత్యక్షంగా ప్రజల్లోకి వెళ్తా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల కోసం ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని వైసీపీ శ్రేణులకు ఆ పార్టీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత తాను ప్రత్యక్షంగా ప్రజల్లోకి వెళుతున్నానని... అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని చెప్పారు. మనం ఇంత త్వరగా ప్రజల్లోకి వెళ్లాల్సి వస్తుందని తాను అనుకోలేదని తెలిపారు. చంద్రబాబు పాలన బాదుడే బాదుడులా ఉందని... సూపర్ సిక్స్ లేదు, సూపర్ సెవెన్ లేదని... అందుకే మనం పోరుబాట పట్టాల్సి వస్తోందని చెప్పారు. ఇప్పటికే రైతుల కోసం ధర్నా చేశామని... ఈ నెల 27న కరెంట్ బిల్లులపై మరోసారి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు.
2027లో జమిలి ఎన్నికలు అంటున్నారని... దీంతో నెలలు గడిచే కొద్దీ చంద్రబాబులో భయం పెరిగిపోతోందని జగన్ అన్నారు. మనం మాత్రం రెట్టించిన ఉత్సాహంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. దేశ చరిత్రలో ఎవరూ చేయని మంచి పనులను మన ప్రభుత్వ హయాంలో చేశామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని చెప్పారు.

# సంపాదకీయం




## అన్నదాత బతుకులో వెలుగులు నింపలేమా !

మట్టిని ఆహారంగా మార్చగల నైపుణ్యం రైతులకు మాత్రమే స్వంతమని మనకు తెలుసు. రైతు తన చెమటను అన్నంగా మార్చగల నేర్పరి. అన్నదాతగా పేరొంది, తను ఆకలితో ఉన్నా లోక ఆకలి తీర్చగల త్యాగశీలి కర్షకుడు. కర్షకుడి కడుపు మాడితే దేశానికదే శాపం. రైతుకు విశ్రాంతి లేదు. సాగుబడి కొనసాగుతేనే పల్లెంలోకి పలురుచుల ఆహార పదార్థాలు చేరుతాయి. దేశానికి వెన్నెముక తానే అయినా తన వెన్నెముక అప్పుల కుప్పలు మోయలేక బక్కచిక్కి వంగి పోతుంది. దేశ ఆర్థికాభివృద్ధి హలధారి చేతలతో రచించబడుతున్నది. రైతు ఆనందమే దేశ సౌభాగ్యం. రైతుకు చేయూతనివ్వని ప్రభుత్వం నిరాదరణకు గురవుతుందని చరిత్ర రుజువు చేస్తున్నది. నాగలికి విశ్రాంతి ఇస్తే దేశం అన్నం కోసం అలమటిస్తుంది. అతివృష్టి, అనావృష్టి విపత్తుల్లో నసిగిపోయే ఏకైక జీవి రైతు మాత్రమే. దేశవ్యాప్తంగా దాదాపు 150 మిలియన్ల రైతులు ఉన్నారని, 55 శాతం ప్రజలు వ్యావసాయ రంగం కేంద్రంగా జీవితాలను గడుపుతున్నారని తెలుస్తున్నది. భారతంలోకి యూపీలో రైతాంగం అత్యధికంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రైతుల్లో దాదాపు 80 శాతం మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నప్పటికీ, వారిఅధీనంలో 47శాతం సాగునేల మాత్రమే ఉందని తెలుస్తున్నది. గత మూడు దశాబ్దాల్లో భారతదేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి ఏకైక కారణం మన రైతన్నల శ్రమశ్వేదమే అని మరిచి పోరాదు. దేశవ్యాప్తంగా దాదాపు 51.09శాతం వరకు (394 మిలియన్ ఎకరాలు) నేల వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నది. దేశంలోని మొత్తంలో వ్యవసాయ రంగంలో 46 శాతం శ్రమజీవులు లేదా వర్క్ ఫోర్స్ పనిచేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ హలధారి శ్రేయస్సును కోరుతూ పలు రైతుల హిత పాలసీలను తీసుకువచ్చిన భారత 5వ మాజీ ప్రధానమంత్రి (1979-80) చౌదరీ చరణ్సింగ్ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా"రైతు లేదా కిసాన్ లేదా ఫార్మర్స్ దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది. రైతు దినం-2024 థీమ్గా "సుస్థిర వ్యవసాయం కోసం రైతులను బలోపేతం చేద్దాం" అనబడేఅంశాన్ని తీసుకున్నారు. వ్యవసాయ రంగంతో సాంకేతికలను అనుసంధానం చేస్తూ, రైతు సమస్యలకు పరిష్కారాలు చూపుతూ, రైతు హిత పాలసీలకు పదును పెడుతూ, కర్షకుడి వెతలకు వీలయినంత విరామమిస్తూ హలధారి కుటుంబంలో సంతోష హరివిల్లులు విరిసే విధంగా మన పథకాల రచన జరగాలి. ప్రతి ఒక్కరు రైతుకు మన మనసుల్లో కృతజ్ఞతాభావాన్ని నింపుకోవాలి. గ్రామాభివృద్ధి అంటేనే రైతు సంతోషం అని తెలుసు కోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు బలోపేతం అయినపుడే దేశాభివృద్ధి పరుగులు పెడుతుంది. వ్యవసాయం ద్వారా ఆర్థికాభివృద్ధి, గ్రామీణాభివృద్ధికి ఊతం ఇవ్వడం, సుస్థిర సాగుపద్దతులను ఆచరించడం, రైతు కష్టాన్ని మనస్ఫూర్తిగా గుర్తించడం, ఆదర్శ రైతులను గుర్తించి కృతజ్ఞతగా పూర్వకంగా సన్మానించడం లాంటి అంశాలను రైతు దినోత్సవ వేదికల్లో చర్చిం చడం జరగాలి. సాగుబడి సరళీకరణకు ప్రభుత్వ ప్రభుత్వేతర యంత్రాంగాలు కృషి చేయాలి. రైతు కేంద్రంగా పలు వృత్తుల ప్రజలు తమ జీవితాలను గడుపుతారని మరువరాదు. నేడు కర్షక లోకం సమస్యల విష వలయంలో చిక్కి బక్కచిక్కి పోతున్నది.సాగునీటి కొరత, పరిమిత ప్రభుత్వ చేయూత, వ్యవసాయ యంత్రీకరణ పరిమితులు, సరైన మద్దత్తు ధరల డిమాండ్, ప్రైవేట్ అప్పుల తిప్పలు, బలహీన మార్కెటింగ్ వ్యవస్థలు, నేల నాణ్యత తరిగి పోవడం, ధాన్యం అమ్మకాల్లో మోసాలు, వ్యవసాయ మౌలిక వనరుల కొరత, భూయాజమాన్య హక్కుల చిక్కులు, చిన్న చిన్న భూయాజమాన్యాలు, వాతావరణ ప్రతికూల మార్పులు, అతివృష్టి, అనావృష్టి, పంటల భీమా సమస్యలు, రైతు రుణాల పరిమితులు, నీటి డిమాండ్ పెరగడం, ఎరువుల కొరత, నాణ్యమైన విత్తనాల అలభ్యత, సాగుబడి లాభాలు తరగడం, ధాన్యం నిలువ చేసే యంత్రాంగాల కొరత లాంటి అనేక సమస్యలు రైతుల ఊపిరి తీస్తున్నాం పని చేస్తున్నాయి. వ్యవసాయం లాభసాటి కాకపోవడంతో తీసుకున్న అప్పులకు వడ్డీ సహితం చెల్లించలేక హరధారి ఆత్మహత్యలు సహితం చేసుకోవడం, పురుగు మందులను సేవించి తుది శ్వాస విడవడం ఒక ప్రధాన సమస్యగా చూసేతున్నాం.భారత దేశం ఆహార ధాన్యాలతో నిండి ఉన్నప్పటికీ అన్నదాత కుటుంబాలు మాత్రం రెండు పూటల తినడానికి అన్నం కరువు అవుతున్న వేళ కర్షకుల కుటుంబ శ్రేయస్సు మన నిత్య నినాదంగా వారి అభ్యున్నతికి పునాదులు వేద్దాం. చిన్న సన్నకారు రైతుల పక్షపాతిగా పేరొందిన చరణ్ సింగ్ జీవిత లక్ష్యాలను అర్థం చేసుకొని, రైతు రాజ్య స్థాపనకు ప్రతిన బూనుదాం, సాగు రైతు సంతోషానికి కారణమవుదాం

## సెక్యులరిజం అర్థం మారుతోందా !!

సెక్యులరిజం అనగా తెలుగులో లౌకికవాదం. అనగా ఆక్సఫర్డ్ డిక్షనరీ ప్రకారం మత రహితం. ఈ పదాన్ని మొదటిసారిగా 1840లో హెూలీయాక్స్ అనే బ్రిటన్ నాస్తికుడు ప్రతిపాదించాడు. పరిపాలనలో అంతకు ముందు అంతా పరలోకానికి చెందినదిగాఉండేది. సెక్యులరిజం ప్రకారం ఇక అంతా ఇహలోకానికి అనగా మనిషి చుట్టు ఉండాలి అనేఅర్థంతో ఈపదప్రయోగం జరిగింది. దీన్నే మనరాజ్యంగములో చేర్చుకున్నాము. ఎందుకంటె మనదేశంలొ భిన్నమతాలు, భిన్న ఆచారాలు, భిన్న సంస్కృతులు ఉన్నాయి కనుక, ఏఒక్కదాన్ని ప్రోత్సహింసకుండా, ఉండేందుకు లౌకికవాదం సరి అయినది అని రాజ్యంగములో చేర్చారు. అంటే ప్రభుత్వము పాలనలో మతపరమైన వాటిని ప్రోత్సహింసరాదు, పాటించరాదు, వాటికొరకు ప్రజాదనం ఖర్చుచేయరాదు. దేవుడూ మతమూ వ్యక్తిగతంగానే ఉంచుకొవాలి అన్నది లౌకికవాదం యొక్క లక్ష్యము . మనంచదువుకున్నదానిలో ఇదేఅర్థముంది. అందుకె మన మొదటిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ తన పాలనలో మతపరమైన ఆచారాలకు ఎక్కడా తావివ్వలేదు. 1955 డిసెంబరులో నాగార్జునసాగర్ డామ్ శంఖుస్తాపన సమయంలొ ముహుర్తము, పూజలు, టెంకాయలూ, బ్రాహ్మడు, మంత్రాలూ లేకుండా ఒక దీపం వెలిగించి, అధునిక దేవాలయాన్ని జాతికి అంకితం చేస్తున్నానని అన్నాడు. ముహుర్తము బ్రాహ్మడు మంత్రాలూ టెంకాయ కొట్టడాలు లేకుండా శంఖుస్తాపన చేసినా , దాని ఫలాలు లక్షలాదిమంది అనుభవిస్తున్నారు. లౌకికవాదాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపైనఉంది.ముఖ్యంగా న్యాయవ్యవస్థపై ఎక్కువగాఉంది. అయితే ఈరొజు లౌకికవాదం అర్థం మారిందా అన్న అనుమానంవస్తుంది . అన్ని వ్యవస్థలకంటే న్యాయవ్యవస్త పరవాలేదు అని ప్రజలు భావిస్తున్నారు. అయితే ఈరొజు న్యాయమూర్తుల తీరు చూస్తూంటే లౌకికవాదానికి క్రొత్త అర్థం సృష్టించారా అన్నఅనుమానం వస్తుంది. నిన్న సోమవారం నాడు ఏపి హైకోర్టు లో క్రిస్మస్ పండుగజరిగింది. నెల్లూరు లో సాక్షాత్తు కలెక్టరెట్ లో కలెక్టర్ క్రిస్మస్ ఉత్సవాలు జరిపాడు. చాలాచోట్ల కూడా జరిగాయి. దీనికి ఎవరు బాధ్యతవహించాలి ? ప్రభుత్వపరంగా , అధికారకంగా మతపరమైన వాటిని జరపకూడదు అని రాజ్యంగములో వ్రాసుకొని ....ఇలా జరపటం ఏమనుకోవాలి ? అందునా చట్టాన్ని పరిరక్షించవలసిన జడ్జీలు, కలెక్టర్లూ ఇది సహిం చారని విషయము . మనది మతపరమైనదేశం కాదు . సెక్యులర్ దేశం . దీనిపైన నిన్న జరి గి న సంఘటనలపై సంభందినవారు ఒక వివరణ ఇవ్వవలసిన అవసరంఉంది.

**నార్నెవెంకటసుబ్బయ్య, 9290617819**

## ఎన్డీయేకు ధీటుగా మమత సారథ్యంలో 'ఇండియా'!?



**- అంబీర్ శ్రీకాంత్**
**81859 68059**

■ 'ఇండియా' నాయకత్వంపైన ఎనలేని ప్రశ్నలు ■ బీజేపీ వ్యతిరేక పోరాటంలో మమత మూల స్తంభం
■ దీదీతో భేటి కానున్న కూటమిలోని ప్రతినిధులు ■ మమత నాయకత్వం భేషంటున్న లాలూ ప్రసాద్ యాదవ్
■ సంక్షేమ పథకాల చరిష్మాతో కమలనాధులను నిలువరిస్తున్న మమత

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇండియా కూటమికి సారథ్యం వహించాలనే విషయంలోని కూటమిలోని మిత్రపక్షాల నేతలు మద్దతు తెలుపుతున్నారు. తాజాగా సొంత కాంగ్రెస్ పార్టీ నేత మణిశంకర్ అయ్యర్..సైతం 'ఇండియా' నాయకత్వంపైన కామెం ట్స్ చేశారు. మమతాబెనర్జీతో పాటు మరికొందరికి విపక్ష కూటమి నడిపించే సామర్థ్యముందని, కూటమి చీఫ్గా కాకుండా మామూలుగా ఉంటేనే రాహుల్గాంధీకి గౌరవముంటుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశాను కాబట్టి దానిని సరిగా నడపాల్సిన బాధ్యత కూడా తనపైనే ఉందని, బెంగాల్ నుంచే 'ఇండియా'ను నడిపిస్తానని సీఎం మమత పేర్కొన్నారు. ఆమెకు కూటమి మిత్రపక్షాల మద్దతు సైతం లభిస్తోంది. ఆర్జేడీ(రాష్ట్రీయ జనతాదళ్) అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ మమతకు సపోర్టు చేశారు.

"బీజేపీ వ్యతిరేక పోరాటంలో మమత మూలస్తంభం. కూటమి లీడర్లందరం కూర్చొని నాయకత్వం గురించి మాట్లాడుకుందాం" అని అన్నారు. ఉద్ధవ్ వర్గం శివసేన నేత సంజయ్ రౌత్ మాట్లా డుతూ.. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్కతాకు వెళ్లి దీదీతో భేటి కానున్నట్టు చెప్పారు. ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ సైతం ఈ విషయమై స్పందించారు. మమత నాయకత్వంలో 'ఇండియా' కూటమి ముందుకెళ్లాలని కోరుకుంటున్న ట్టు వెల్లడించారు. మమతకు మద్దతిస్తున్నామని స్పష్టం చేశారు.

ఎన్నికల్లో వరుస పరాజయాల నేపథ్యంలో 'ఇండియా' సారథిగా కాంగ్రెస్ వ్యవహరించకూడదని మిత్రపక్షాలు వాదిస్తున్నాయి. ఈ క్రమంలోనే పశ్చిమ బెంగాల్ సీఎం మమత నాయకురాలిగా ఉండాలని అంటున్నాయి. నాయకత్వంపై భిన్నస్వరాలు పెరుగుతున్నాయి. కానీ, ఇప్పటికప్పుడు సారథి మార్పుతో 'ఇండియా' కూటమికి సానుకూల పవనాలు వీస్తాయనే గ్యారంటీ అయితే కనబడటం లేదనేది స్పష్టంగా కనబడుతోంది. "పశ్చిమ బెంగాల్ రాష్ట్ర గర్వం, సంక్షేమ పథకాల" చరిష్మాతోనే మమతాబెనర్జీ ఆ రాష్ట్రంలో బీజేపీని నిలువరించగలిగింది. దేశవ్యాప్తంగా ఆమెకు, ముఖ్యంగా ఆమె పార్టీ టీఎంసీకి ఏ మేరకు ఆదరణ లభిస్తుందనే ప్రశ్నలకు సమాధానం ఆమెకు మద్దతిస్తున్న నాయకులు చెప్పాల్సి ఉంటుంది. ప్రాంతీయ పార్టీగానే ఉన్న టీఎంసీ దేశవ్యాప్తంగా ఏ నినాదంతో జనంలోకి వెళ్తుందనేది ప్రశ్నగానే ఉంటుంది. దేశంలోనే ఏకైక మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న మమత..తన రాష్ట్రంలో బీజేపీని సమర్థవంతంగా లోక్సభ, అసెంబ్లీ ఎలక్షన్స్లో ఎదుర్కొనగలిగింది. కానీ, ఇతర రాష్ట్రాల్లో ఆ మేరకు ప్రభావం చూపాలంటే ఆయా రాష్ట్రాల్లోని పరిస్థితులపైన, ప్రజలకు ఏ మేరకు ప్రభావితం చేయగల విషయాలను ప్రస్తావించగలరనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. వీటన్నింటికీ ఆమె ఆన్సర్ చేయగలిగాలి. మరీ ముఖ్యంగా బీజేపీలోని మోడీ, అమిత్ షాల వ్యూహాలు, జాతీయ వాద దృక్పథం..బలమైన ఎలక్టోరల్ స్ట్రాటజీని ఎదుర్కొనగలిగేలా ప్రణాళికలు ఉండాలని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

సైద్ధాంతికంగా బీజేపీకి బలమైన శత్రువుగా నిజానికి కమ్యూనిస్టులు ఉంటారు. కానీ, వారికున్న ఎలక్టోరల్ పర్సంటేజీ, ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో వారు అసలు నిలబడలేకపోతున్నారు. దాంతో ఆటోమేటిక్గా బీజేపీ ప్రత్యర్థిగా కాంగ్రెస్కే అవకాశాలు ఉంటాయి. అయితే, హస్తం పార్టీ సైతం స్థానిక పరిస్థితులకు తగ్గట్టు వ్యవహరించాలి. కొన్ని సార్లు పట్టువిడుపులను అనూహ్యంగా ప్రదర్శిస్తూ..బ్యాలెన్స్ చేసుకుంటుండాలి. 'అనువుగాని చోట అధికులం అంటే' మాత్రం మళ్లీ కథ మొదటికే వచ్చేలా పరిస్థితులు ఏర్పడుతాయి.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు అందించేదెన్నడు ?

■ పేదల విద్యాబాధలు తీర్చేలా వైఎస్ శ్రీకారం చుట్టిన గొప్ప పథకం ■ దానిని వి.యవంతంగా కొనసాగించిన తదుపరి ప్రభుత్వాలు ■ లబ్దిపొందిన దళిత, గిరిజనుల పేద, బడుగు, బలహీన వర్గాలు ■ తాజా పరిణామాలతో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి తూట్లు ■ నిధులు సమయానికి విడుదల చేయని కారణంగా ఆగుతున్న చదువులు



**లకావత్ చిరంజీవి**
**వరంగల్**

తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడిసిన్, వృత్తి విద్యా కోర్సులు విద్యార్థులు ఉన్నత విద్యను చదువుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే మాట నిజమే అని విద్యార్థులు అంటున్నారు. వెనుకబడిన తరగతుల వారు ఉద్ధరించడానికి విద్య అగ్రస్థానంలో ఉంది. విద్యా అనేది మనదేశంలో పురాతనకాలం నుంచి సైతం అతి ప్రాముఖ్యమైనదిగా భావించేవారు. విద్యకు విజ్ఞానాన్ని బోధించే వారికి సైతం అధిక ప్రాముఖ్యత ఇచ్చేందుకు అవకాశం ఉండేది. అయితే ఇప్పుడు విద్య అందులోను ఉన్నత విద్య ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, వివిధ వృత్తి విద్య కోర్సులు రుపాంతర చెందింది. ఈ ఉన్నత విద్య అన్ని వర్గాల దళిత, గిరిజనుల పేద, బడుగు, బలహీన వర్గాలు శ్రామిక, కార్మిక, కర్షక వర్గాల సైతం అందుబాటులో ఉండే విధంగా గత ప్రభుత్వాలు ఆలోచించి వ్యూహంతో ఒకగొప్ప పథకాన్ని శ్రీకారం చుట్టారు. ఆ పథకాన్ని ఫీజు రీయింబర్స్ మెంట్ పథకంగా నామకరణం చేశారు. యుద్ధ ప్రాతి పదికన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి విధి విధానాలను రూపొందించారు. ప్రభుత్వ ఉద్యోగం లేని రెండు లక్షల వార్షిక ఆదాయం లోపు గల కుటుంబాలకు సంబంధించి అర్హులైన విద్యార్థు లకు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని వర్తింపచేసి ఇంజనీరింగ్ కోర్సు చదవాలని భావిస్తే ఇంజనీరింగ్ కోర్సుకి అయ్యే మొత్తం ఫీజును అంతే కాకుండా వివిధ రకాల కోర్సులను చదివితే ఆయా కోర్సుల ఫీజులను కూడా మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించింది. 2008-2009 వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ ఫీజు రీయింబర్స్ మెంట్ అనే పథకాన్ని ప్రారంభించారు. ఆ ప్రభుత్వం హాయంలో కొన్ని సంవత్సరాల పాటు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల జరిగినప్పటికీ ప్రభుత్వాలు, అధికారులు మారుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని బదులుగా ఇతర పథకాల పై శ్రద్ధ వహించి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని తూట్లు పొడుస్తూ ఆ పథకాన్ని నీరు గారుస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రేపటి తరం కోసం రానున్న రోజుల్లో రాష్ట్ర తద్వారా దేశ అభివృద్ధి కొరకు పెడుతున్న పెట్టుబడిగా భావించాల్సింది పోయి ఈ పథకాన్ని ఒక వృధా ఖర్చులాగా భావిస్తున్నట్లు కనిపిస్తుంది. దాన్ని కారణంగా పేద, బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్య దూరమయ్యే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. దళిత వర్గాలకు, గిరిజనులకు ఉన్నత విద్య ఒక అందని ద్రాక్ష లాగా తయారయింది. ప్రతి సంవత్సరం దాదాపుగా 11 లక్షల నుండి 13 లక్షల విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి విద్యార్థులు ఆన్ లైన్ నమోదు చేసుకుంటున్నారు. దీని కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు 2,000 వేల కోట్ల రూపాయల నుండి 2,500 వేల కోట్ల రూపాయల వరకు ఆర్థిక భారం పడనున్నది. అయితే ఇంతకు పూర్వం పూర్తిగా కోర్సుల మొత్తం ఫీజును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ ఉండేది. అయితే ఇప్పుడు మాత్రం ఇందుకు భిన్నంగా ఫీజు 35 వేల రూపాయల కంటే అదనంగా ఉన్నప్పటికీ ప్రభు త్వం కేవలం 35, వేల రూపాయలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుంది. దీని కారణంగా మిగతా ఫీజును చెల్లించే క్రమంలో సైతం సామాన్య విద్యార్థుల మీద వారి కుటుంబాల మీద తీవ్రమైన ఆర్థిక భారం పడుతుంది అనేది ఎవరు కాదనలేని నిజం. దీని కారణంగా విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసే 35 వేలు కాకుండా మిగతా ఫీజు కోసం ఐదు రూపాయలకి, పది రూపాయలకి అప్పులను తీసుకువచ్చి చెల్లిస్తున్నారు. ప్రభుత్వ విడుదల చేసే 35 వేల రూపాయలు సైతం సమయానికి విడుదల చేయని కారణంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉన్నత విద్యను అభ్యసించాలి అనే ఆశను, కోరికలను విద్యార్థులు వదిలేస్తున్నారు . దీని కారణంగా అనేక మంది విద్యార్థులు ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ విడుదల చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం, ఆలస్యం పథకాల అమలు తీరు సరిగ్గా లేని కారణంగా చివరకు చేసే కోర్సులు పూర్తయిన విద్యార్థులు సైతం ఇకపై చదువుల కోసమో, ఉద్యోగ అవకాశాల కోసమో, ఏమో కళాశాలలో విద్యార్థులు ధ్రువపత్రాలు ఇవ్వాలని యాజమాన్యాలను కోరడం జరుగుతుంది. అయినా యాజమాన్యం పట్టించుకోక చదు వులు అయిపోయిన విద్యార్థులకు సైతం ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయని కార ణంగా విద్యార్థులు అత్యంత తీవ్రమైన మనోవేదనకు గురవుతూ యాజమాన్యాలు చేస్తున్న పాశవిక చర్యలకు విద్యార్థులు బలైపోతున్నారు.

**విద్యార్థులు చదువులకు దూరం :** ఉన్నత చదువుల అవకాశం వదులు కోలేక, వచ్చిన ఉద్యోగం అవకాశాన్ని వదులుకోలేక తల తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి పెండింగ్ లో ఉన్న కళాశాలల ఫీజులను చెల్లించి విద్యార్థులు వారి యొక్క ధ్రువ పత్రాలను తీసుకుంటున్నారు అనేది ఎవరు కాదన లేని నిజం. తెలంగాణలో విద్యారంగ పరిస్థితి అత్యంత దయ నీయంగా రోజు రోజుకు దిగజారుతూ విద్యాలయాల ప్రమాణాలు పడిపోతూ వస్తున్నాయి. గత ప్రభుత్వ హాయంలో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని విద్యార్థుల కొంత ఆలస్యమైనా కొంత మేరకు చెల్లించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసే నిధు లను సమయానికి విడుదల చేయకపోవడంతో విద్యార్థులు కొంత ఇబ్బందులు పడ్డారని చెప్పవచ్చు. అయితే కనీసం ఇప్పుడు అధికారం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ లాంటి గొప్ప గొప్ప ఆలోచనలు చేస్తుంటే రాష్ట్రంలోని విద్యారంగంలో గణనీయంగా మార్పులు వస్తాయని అనుకున్నారు. కానీ ఈ ప్రభుత్వం తీరు సైతం అలాగే ఉంది. ప్రభుత్వం ఏర్పడి సుమారు పదకొండు నెలలు కావస్తున్నప్పటికీ ఈరోజు వరకు కనీసం విద్యాశాఖకు ఒక మంత్రి లేకపోవడంతో విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలు, పరిష్కరించే వారు కరువయ్యారని చెప్పవచ్చు. ఇప్పటి వరకు విద్యాశాఖపై ఒక సమావేశం నిర్వహించేది లేదు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు అయితే ముందు ఏ ప్రభుత్వం ఉన్నా ఇప్పుడు ఉన్న ప్రభుత్వం మాత్రం విడుదల చేసి విద్యార్థి సమాజానికి భరోసా ఇవ్వాల్సి ఉండేది. దాదాపుగా 2020-2021 విద్యా సంవత్సరం నుంచి 2021-22, 2022-23, 2023-24 వరకు దాదాపుగా 8,350 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి. ప్రైవేట్ కళాశాలలో, ప్రభు త్వ కళాశాలలో ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను విడు దల చేయకపోతే మేమే చెల్లిస్తామని విద్యార్థులే బాండ్ పేపర్పై అండర్ టేకింగ్ రాసి ధ్రువపత్రాలను తీసుకొనే దుస్థితి ప్రభుత్వ విశ్వవిద్యా లయ, ప్రభుత్వ కళాశాలలో ఉంటే ఇక ప్రైవేట్ కళాశాలలో ఎంతటి దారుణ పరిస్థితులు ఉంటాయో చెప్పవచ్చు. కావున రాష్ట్ర ప్రభుత్వ విద్యా సంవత్సరం ప్రారంభంలోని ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తే విద్యాలయంలో చక్కని విద్యా వాతావరణ ఉంటుందని విద్యార్థి, ప్రజా సంఘాలు భావిస్తున్నాయి. నాలుగు సం వత్సరాల నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాని కారణంగా రాష్ట్రంలోని డిగ్రీ అండ్ పీజీ, ఫార్మసీ కళా శాల యాజమాన్యాలు, విద్యార్థులు కళాశాలలు మూసివేసి తమ సమస్యలు తెలియజేయడానికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్డుపై వచ్చి ధర్నా చేసే పరిస్థితి ఎదురవుతుంది. వీటికి విద్యార్థి సంఘాలు అండగా నిలిచి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని ప్రైవేట్ కళాశాల యాజమా న్యాలు అనుకుంటున్నాయి. ఇదిలా ఉంటే నెమ్మదిగా ఇంజనీరింగ్ కళాశాలలు సైతం మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దాని కారణంగా విద్యార్థులు విలువైన తమ విద్యా సంవత్సరాని కోల్పోవాల్సి వస్తుందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిప దికన విద్యార్థులకు బాసటగా నిలిచి పెండింగ్లో ఉన్న ఫీజు రీయిం బర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని,తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు అండగా ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘా లు, రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నాయి.

## ప్రయివేట్ విద్యాసంస్థలపై నియంత్రణ ఏది?

నేడు విద్య వ్యాపారం అవుతున్న దిశలో ప్రయివేట్ సంస్థలు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతోంది. రెండు తెలుగు రాష్టాలలో రెండు ప్రముఖ విద్యాసంస్థలలో విద్యార్థుల పై ఒత్తిడి ఎక్కువగా ఉంది. అదే కోవలో మరి కొన్ని విద్యా సంస్థలు ఉన్నాయి. అయితే ఎక్కువగా ఆ రెండు విద్యా సంస్థలలోనే మరణాలు జరుగుతుండడం భాద కరం. ప్రభుత్వ విద్యా సంస్థల మాదిరిగా అక్కడ ప్రణాళిక ఉండదు. ఒక్కో విద్యా సంస్థ ఒక్కో తీరుగా ఉంటాయి. పరీక్షల నిర్వహణ,సెలవుల తీరు వేరు వేరుగా ఉంటాయి. ఉదాహరణకు ప్రభుత్వ విద్యా సంస్థలలో రెండవ శని వారం సెలవు ఉంటుంది. అదే ప్రైవేట్ విద్యా సం సంస్థలలో ఉండదు. పైగా ఒక వేళ సెలవు ఇచ్చిన మధ్యాహ్నం వరకు ' స్టాఫ్ ' ఉండి పోవాలి అంటారు. విద్యార్థులకు సెలవు ఇచ్చి పని చేసే వారిని రమ్మనడం నియంతలు చేసే పని. మరో ముఖ్య విషయం ఏమనగా ఆదివారం ముందు, వెనుక సెలవు పెట్టుకోకూడదు. సెలవులు కూడా ఎక్కువ పెట్టరాదు. కనీసం రెండు లేక మూడు సెలవులైన ఉండాలి.రెండవ శని వారం ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తే అసలు స్టాఫ్ సెలవులే పెట్టుకోరు. ప్రైవేట్ లో కూడా ఖచ్చితంగా సెలవు పాటించేలా ఆదేశాలు జారీ చేయాలి. అలా పాటించని విద్యా సంస్థలపై భారీ జరిమానా కాని గుర్తింపు రద్దు కాని చేయాలి.లోకల్ ముఖ్యమైన పండుగలు, జాతరలు ఉంటే సెలవు ఉండదు. విద్యార్థులు ఏమో పలచగా ఉంటారు.ప్రైవేట్ పాఠశాలలో కావొచ్చు, కళాశాలలో కావొచ్చు ఇదే ధోరణి కనపడుతోంది.పరీక్షల నిర్వహణ, మరీ ఘోరంయూనిట్ టెస్టులు ప్రక్కన పెడితే ప్రధాన పరీక్షలు అయిన క్వటర్లీ ., హాఫ్ ఎర్లీ పరీక్షలు ఇష్టానుసారం, ప్రశ్న పత్రాలు కూడా రక రకాలుగా ఉంటాయి. ప్రభుత్వ షెడ్యూల్ పాటించరు. కనుక ప్రభుత్వ విద్యా సంస్థలలో ఏ పేపర్ వస్తుందో అదే నిర్వహించాలి. మరి పబ్లిక్ పరీక్షలు ఏమో ప్రభుత్వానివే కావాలి, టైమింగ్స్ కూడా ప్రభుత్వం నిర్వహించే టైం టేబుల్ వాడతారు. కేవలం పబ్లిక్ పరీక్షలు ఒక్కటే ఆయా విద్యా సంస్థలు, మిగతా సంస్థలు పాటిస్తాయి. వీటికే మో నిబంధనలు ఉండవు. ఇష్టాను సారంగా పరీక్షలు, సెలవులు ఇచ్చే ప్రైవేట్ విద్యా సంస్థలు ఇవి పాటిస్తున్నప్పుడు, మిగతా రూల్స్ ఎందుకు పాటించవు. పబ్లిక్ పటరీక్షలు కూడా స్వతహగ నిర్వహించుకోవచ్చు కదా. ఊహు



అల చేయవు. పబ్లిక్ పరీక్షలకేమో ప్రభుత్వ పేపర్స్ కావాలి. లేకపోతే వాటికి మనుగడ ఉండదు. పబ్లిక్ పరీక్షలప్పుడు ప్రభుత్వ షెడ్యూల్ అనుసరిస్తున్నప్పుడు మిగతా వాటిని ఎందుకు పాటించరు? ఈ విధానం మంచిది కాదు. ప్రభుత్వం ఓ చట్టం తెచ్చి, ప్రభుత్వ సెలవులు, పరీక్షలు అన్నీ ప్రైవేట్ విద్యా సంస్థలు పాటించేలా చేయాలి. యూనిఫామ్ కూడా ఒక్కో స్కూల్ ఒక్కో విధానాన్ని అను సరిస్తూ ఉన్నాయి. ప్రభుత్వం కాని, ప్రైవేట్ కాని చదువుతున్న విద్యార్థులు అందరికీ ఒకే యూనిఫామ్ ఉండాలి. ఆ డ్రెస్ ను బట్టి అతను స్కూల్ విద్యార్థి అని అర్థం అవుతుంది. విద్యార్థులకు గుర్తింపు కార్డు కూడా ఇవ్వాలి. (ఇవి కొన్ని విద్యా సంస్థలు పాటిస్తున్నాయి ). సదరు విద్యార్థి చదువు మానేస్తే యూనిఫామ్, గుర్తింపు స్వాధీనం చేసుకో వాలి. ఫీజుల భారం ఆకాశాన్ని అంటుతున్నాయి. అంతా ఒకే విధం గా లేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం - ఒకే ఎన్ని కలు అంటున్నప్పుడు ఇదెందుకు సాధ్యం కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలి ప్రయోగాత్మకంగా రెండు తెలుగు రాష్టాలు కూడా నిర్ణయాలు తీసుకోవాలి. ఆంధ్ర అంతా ఒక విధానం, తెలంగాణ అంతా ఒక విధానం ఉండాలి. తదనుగుణంగా మిగతా రాష్టాలు కూడా ఒకే పరీక్ష, ఒకే సెలవు అనే పద్ధతి అమలు చేస్తాయి ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉండాలి. ప్రైవేట్ విద్యార్థులలో తీవ్ర ఒత్తిడి ఉంటోంది. ఆ ఒత్తిడికి తట్టుకోలేకే మర ణాలు సంభవిస్తున్నాయి. ప్రైవేట్ వారికి ఒక ఆట స్థలం ఉండదు. అసలు క్రీడాలకే వారు ప్రాముఖ్యత ఇవ్వరు. టైం టేబులు లో కూడా పి. ఈ. టి పీరియడ్ ఉండదు. పి.ఈ. టి టీచర్లు ఉండరు. నిత్యం చదువే. వారి వికాసానికి చర్యలు ఏవి? ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కనపడతాయి. స్టాఫ్ను మాత్రం ప్రైవేట్లో 'తోలు ' తీస్తున్నారు. అడ్మిషన్స్ కొసం ఆడ, మగ సైతం వాడుకుంటున్నారు. ఎండ కాలంలో వీళ్ళ అవస్థ చెప్పనలవి కాదు. ఒక ప్రైవేట్ పాఠశాల కాని కళాశాల కాని విద్యార్థుల పట్ల ప్రేమ పూర్వక ఆదరణ ఉంటే వద్దొద్దన్న అడ్మిషన్స్ వస్తాయి. అసలు కాన్వాస్ చేయకూడదు. కాకపోతే ఉపాధ్యాయులు కాని, అధ్యాపకులు కాని వారి తల్లితండ్రులను కలవవచ్చు. దానికి ఓ ప్రణాళిక రూపొందించుకోవాలి. పేరెంట్స్ మీటింగ్ కు కొంతమంది రారు. సదరు విద్యార్థి ప్రగతి తెలియదు.అందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు పేరెంట్స్ గృహలకు వెళ్ళి వివరిస్తే బాగుంటుంది. ఏది ఏమైనా ప్రభుత్వ విద్యా సంస్థలలో జరిగే పరీక్షలు, సెలవులు (రెండవ శని వారం కూడా ) ప్రైవేట్ విద్యా సంస్థలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే ప్రైవేట్ వాళ్ళే విద్యార్థులా!ప్రభుత్వ సంస్థలలో చదివే వాళ్ళు విద్యార్థులు కారా!అనే మీ మాంస ఎదురవుతుంది.

**– కనుమ ఎల్లారెడ్డి,**
**93915 23027.**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# దేశవ్యాప్తంగా ఓలా ఎలక్ట్రిక్ 4,000 స్టోర్లు

భారతదేశపు అతిపెద్ద ప్యూర్ ప్లే ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తన నెట్వర్క్ ను దేశవ్యాప్తంగా 4,000 స్టోర్లకు విస్తరించినట్లు ప్రకటించింది. ఈవీ రంగంలో ప్రపం చంలో అత్యంత ముఖ్యమైన విస్తరణలలో ఒకటి, దేశంలో అందుబాటు, వృద్ధి, స్వీకరణను ఇది పెంచుతుంది. ఓలా ఎలక్ట్రిక్ ఈ రంగంలో తన స్థానాన్ని బలోపేతం చేసు కుంది. సర్వీస్ సెంటర్లతో కలిసి 3,200కు పైగా కొత్త స్టోర్లను ప్రారంభించడం ద్వారా, టైర్-1, టైర్-2 నగరాలను దాటి భారతదేశం అంతటా దాదాపు ప్రతి పట్టణం, తాలూకా వరకు చొచ్చుకుపోవడానికి వీలుగా పెద్ద ఎత్తున ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తేవడానికి కంపెనీ కట్టుబడి ఉంది. ఈ సందర్భంగా ఓలా ఎలక్ట్రిక్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ భవిష్ అగర్వాల్ మాట్లాడుతూ, "మేము వాగ్దానం చేశాము, ఇప్పుడు మేము డెలివరీ చేశాము! ప్రతి నగరం, పట్టణం, తాలూ కాకు మా నెట్ వర్క్ ను విస్తరిస్తున్నందున ఈ రోజు భారతదేశపు ఈవీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. సర్వీస్ సెంటర్లతో కలిసి కొత్తగా తెరిచిన స్టోర్లతో, మేము ఈవీ కొనుగోలు, యాజమాన్య అనుభవాన్ని పూర్తిగా పునర్నిర్వచించాము, మా చసేవింగ్వాలా స్కూటర్ ప్రచారంతో కొత్త ప్రమాణాలను నిర్దేశించాము. ఆవిష్కరణల సరిహద్దులను పెంచడానికి, చఎండ్ఐసిఈ ఏజ్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని తెలిపారు.




# ఎంఐసికి సిసిఏ ఆమోదం

హైదరాబాద్ : ఎల్ఈడి వీడియో డిస్ప్లేల రూపకల్పన, అభివృద్ధి మరియు తయారీ లో గ్లోబల్ లీడర్ అయిన ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కెపాసిటీ కమ్ కెపాబిలిటీ అసెస్మెంట్ కోసం ఆమోదం పొందినట్లు ప్రకటించింది. సిసిఏ కంపెనీ జిపిఎస్ స్థాన ఆధారిత పబ్లిక్ అడ్రస్ %ఢ% ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ మరియు ఎఈడి ఏసి మరియు నాన్- ఏసీ రైల్వే కోచ్లలో డెస్టినేషన్ బోర్డులు రపొందిస్తున్నది. ఇటీవల, సభ్యుల ఆమోదానికి లోబడి 5 సంవత్సరాల కాలానికి నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెం డెంట్ కేటగిరీలో కంపెనీ అదనపు డైరెక్టర్గా పెనుమాక వెంకట రమేష్ నియామకానికి బోర్డు ఆమోదం తెలిపింది. పివిరమేష్ ఆసియా పసిఫిక్, యూరప్ మరియు ఆఫ్రికా తో సహా ప్రాంతాలలో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు మరియు కార్పొరేట్ సంస్థ లలో 40 సంవత్సరాలకు పైగా సీనియర్ ఎగ్జిక్యూటివ్ నాయకత్వాన్ని తీసుకువచ్చారు.

## పైసాలో డిజిటల్ లిమిటెడ్ బోర్డు
# నిధుల సమీకరణకు ఆమోదం

PAISALO
EASY LOAN आसान लोन

హైదరాబాద్ : , రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నమోదు చేయబడిన పైసాలో డిజిటల్ లిమిటెడ్ డిపాజిట్ స్వీకరించని ఎన్బిఎఫ్సి, తన బోర్డు ద్వారా రూ. 258.16 కోట్ల నిధులను ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా సమీకరించేందుకు ఆమోదం పొందినట్లు ప్రకటించింది. ఈ ఇష్యూ ప్రకారం ప్రతి వారెంట్ ధర రూ. 58.20 ఉండగా, నాన్-ప్రొమోటర్ గ్రూప్ సంస్థలకు ఈ అనుమతి ఉంది. గతంలో, కంపెనీ ఐడిబిఐ బ్యాంక్కు ప్రైవేట్ ప్లేస్మెంట్ ద్వారా రూ. 29.20 కోట్ల విలువైన 600 కమర్షియల్ పేపర్లను కేటాయించినట్లు ప్రకటించింది. అలాగే, తొలి విడతగా 50 మిలియన్ డాలర్ల ఫారిన్ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్లను (ఎఫ్) విజయవంతంగా సమీకరించింది. ఈ బాండ్లు 7.5% సురక్షితమైన వడ్డీ రేటుతో 2029 నాటికి చెల్లుబాటు అవుతాయి. పైసాలో డిజిటల్ లిమిటెడ్ దేశంలోని పేద, బ్యాంకింగ్ సేవల నుండి వెనుకబడిన ప్రజలకు అందుబాటు అవకాశాలను కల్పించడంలో ముందంజలో ఉంది. ఈ సమీకరించిన నిధులు సంస్థ యొక్క విజన్ను ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థిక ఫలితాలు: సెప్టెంబర్ 30, 2024నాటికి ఏయుఎం రూ. 45,352 మిలియన్లుగా 19% వృద్ధిని నమోదు చేసింది. ఆదాయం 33% పెరిగి రూ. 3736 మిలియన్లకు చేరుకుంది. నికర లాభం 6% పెరిగి రూ. 914 మిలియన్లుగా ఉంది.

## మియాపూర్‌లో ముజిగల్
# మ్యూజిక్ అకాడమీ ప్రారంభం



హైదరాబాద్ భారతదేశపు అతిపెద్ద మ్యూజిక్ ఎడ్యుకేషన్ ప్లాట్ఫామ్, ముజిగల్ తమ అత్యాధునిక సంగీత అకాడమీని హైదరాబాద్లో ప్రారంభించింది. జెపి నగర్, మియాపూర్ (హైదరాబాద్)లో ఉన్న ఈ అకాడమీ 1700 చదరపు అడుగుల విస్తీర్ణం లో విస్తరించి ఉంది, ఇది గాత్ర మరియు వాయిద్యాలతో సహా సంగీతాన్ని నేర్చుక ోవడానికి అత్యంత అనుకూలమైనది. దాదాపు 500 మంది విద్యార్థులకు పలు బ్యాచ్లుగా బోధన చేసే సౌకర్యాలు కలిగిన జెపి నగర్, మియాపూర్ లోని ఈ మ్యూజిక్అకాడమీలో పియానో, కీబోర్డ్, గిటార్, డ్రమ్స్, కర్నాటిక్ వోకల్స్, హిందుస్తానీ వోకల్స్ , వెస్ట్రన్ వోకల్స్, వయొలిన్ మరియు ఉకులేలే లో బోధన చేస్తారు. సంగీత అభ్యాసంలో సమగ్రమైన కార్యాచరణ అందించడం ద్వారా మరియు ఆన్లైన్, ఆఫ్లైన్ రూపాలలో బోధనతో సంగీత విద్యలో అత్యున్నత ప్రమాణాలను ముజిగల్ యొక్క అత్యాధునిక అకాడమీ ఏర్పరిచింది. ఇదే కేంద్రంలో సంగీత పరికరాలను సైతం విక్రయాలకు అందుబాటులో ఉంచారు. ముజిగల్ అకాడమీ ప్రారంభం గురించి ముజిగల్ ఫౌండర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఏలూరి మాట్లాడుతూ " సంగీత విద్యను అందరికీ చేరువ చేయాలనే మహోన్నత లక్ష్యంతో ముజిగల్ అకాడమీ తీర్చిదిద్దాము. ఇది సంగీతంలో ఒకరు ఆశించే అత్యుత్తమ అభ్యాస మరియు బోధన అనుభవాన్ని సూచిస్తుంది. భారతీయ శాస్త్రీయ మరియు పాశ్చాత్య సంగీతంలో విస్తృత శ్రేణి కోర్సులను ఇది అందిస్తుంది. ఈ కోర్సులను నిష్ణాతులైన సంగీత అధ్యాపకులు బోధించనున్నారు. వీటితో పాటుగా, అభ్యాసకులను లక్ష్యంగా చేసుకుని ఓ నిర్మాణాత్మక కరిక్యులమ్ (బోధనాంశాలు), పీరియాడిక్ ఎస్సెస్మెంట్స్, సర్టిఫికేషన్, సౌకర్యవంతమైన ఫీజు చెల్లింపు ప్లాన్స్, సుశిక్షితులైన అధ్యాపకులను అందుబాటులో ఉంచాము" అని అన్నారు.

సిట్రోయన్ అనేది ఫ్రెంచ్ కార్మాకర్ నుంచి ఎంట్రీ-లెవల్ మోడల్. దీని బేస్ ధర రూ. 6.16 లక్షలుగా ఉంటే దీని టాప్- స్పెక్ ట్రిమ్ ధర రూ. 10.26 లక్షలుగా ఉంటుంది. అలాగే ఎయిర్ క్రాస్ కాంపాక్ట్ ఎస్యూవీ ధరలు రూ. 8.49 లక్షలు నుంచి రూ. 14.54 లక్షల వరకు ఉంటుంది.

## అక్టోబర్లో ఈపీఎఫ్ఓకి 13.41 లక్షల మంది చందాదారులు



దిల్లీ: ఉద్యోగ భవిష్య నిధి సంస్థలోకి అక్టోబర్ నెలలో నికర ప్రాతిపదికన 13.41 లక్షల మంది కొత్త చందాదారులు చేరినట్లు కేంద్ర కార్మిక శాఖ వెల్లడించింది. ఇందులో 7.50 లక్షల మంది తొలిసారి ఉద్యోగంలో చేరిన వారిగా వెల్లడించింది. ఉపాధి అవకాశా లు పెరగడం, ఈపీఎఫ్ఓ చేపడుతున్న అవగాహన కార్యక్రమాల మూలంగా ఈ సంఖ్య పెరుగుదల సాధ్యమైందని కార్మిక శాఖ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. కొత్తగా సభ్యులుగా చేరిన వారిలో 18-25 వయసున్న వారే 58.49 శాతంగా ఉన్నట్లు కార్మికశాఖ తెలిపింది. వీరి సంఖ్య 5.43 లక్షలుగా పేర్కొంది. సంఘటిత రంగంలో ఉద్యోగంలో చేరుతున్న వారిలో యువతే ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని, అందులో తొలిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్యే అధికమని డేటా చెబుతోంది. అక్టోబర్ నెలలో ఈపీఎఫ్ఓను వీడి మళ్లీ చేరిన వారి సంఖ్య 12.90 లక్షలుగా ఉందని కార్మిక శాఖ తెలిపింది. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారిలో 2.09 లక్షల మంది మహిళలు ఉన్నారని తెలిపింది. అత్యధికంగా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, దిల్లీ, హరియాణా, తెలంగాణ, గుజరాత్ రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో చందాదారులు చేరినట్లు పేర్కొంది. రోడ్డు మోటార్ ట్రాన్స్పోర్ట్, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రైవేటు బ్యాంకులు అక్టోబర్ నెలలో అధికంగా ఉపాధి కల్పించిన రంగాలుగా నిలిచినట్లు వెల్లడించింది.

# టొయోటా కిర్లస్కర్ మెటార్స్ "హ్యాపీయర్ పాత్స్ టుగెదర్" ప్రచారం

టొయోటా కిర్లస్కర్ మెటార్స్ను విజన్ను భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో తీసుకురావడానికి సిద్ధంగా ఉంది, ఇది 2025 జనవరి 17 నుండి 22 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనుంది. "హ్యాపీయర్ పాత్స్ టుగెదర్" అనేది ప్రచారం యొక్క విస్తృతమైన కథనంగా పనిచేస్తుండగా, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025 అద్భుతమైన చలనశీలత పరిష్కారాలు మరియు కమ్యూనిటీ-ఆధారిత కార్యక్రమాల ద్వారా దాని ఆచరణాత్మక అనువర్తనాలను గుర్తించడానికి సరైన వేదికను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో, టయోటా అనేక అధునాతన సాంకేతికతలను ప్రదర్శిస్తుందని భావిస్తున్నారు, ఇందులో సెల్ఫ్ ఛార్జింగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ , ప్లగ్-ఇన్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాలు బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలు , ఫ్యూయల్ సెల్ ఎలక్ట్రిక్ వెహికల్ను రియు ఫ్లెక్సీ-ఫ్యూయల్ సెల్ఫ్ ఛార్జింగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాలు ( . విభిన్న భౌగోళిక ప్రాంతాలు మరియు జీవనశైలిలో విభిన్న అవసరాలు కలిగిన కస్టమర్లు విభిన్న సాంకేతిక ఎంపికలకు యాక్సెస్ను ప్రారంభించేలా ఈ వైవిధ్యభరితమైన విధానం నిర్ధారిస్తుంది, తద్వారా క్లీనర్, మరింత స్థిరమైన చలనశీలత ఎంపికలకు అతుకులు లేని పరివర్తనను నిర్ధారిస్తుంది. శబరి మనోహర్ - వైస్ ప్రెసిడెంట్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్, టొయోటా కిర్లోస్కర్ మోటార్ మాట్లాడుతూ "మా కొత్త కార్పొరేట్ ప్రచారమైన "హ్యాపీయర్ పాత్స్ టుగెదర్"ని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ప్రచారంలో ఉన్న ప్రతి చొరవ అందరికీ సంతోషాన్ని వ్యక్తపరిచే మా మిషన్లో ఒక ముందడుగును సూచిస్తుంది. మొబిలిటీ కంపెనీగా మారడానికి మేము మా ప్రయాణాన్ని తీవ్రతరం చేస్తున్నప్పుడు, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో మా భాగస్వామ్యం భారతదేశంలో టయోటా యొక్క విస్తృత మిషన్ను ప్రతిబింబిస్తుంది. ఇది మా తయారీ ప్రక్రియలు, సరఫరా గొలుసు కార్యకలాపాలు మరియు డీలర్ నెట్వర్క్లో స్థిరమైన అభ్యాసాలను కలిగి ఉండటానికి అధునాతన సాంకేతికతలను మించి విస్తరించింది. అన్నారు




# సెకండ్ హ్యాండ్ కార్ల కొనుగోలుపై జీఎస్టీ బాదుడు




కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. సెకండ్ హ్యాండ్ కార్లపై ఉన్న జీఎస్టీని 12 నుంచి 18 శాతానికి పెంచారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో జైసల్మేర్ లో డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు వస్తువులపై ఉన్న జీఎస్టీ శ్లాబులను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పాప్ కార్న్ నుంచి పాత కార్ల వరకూ వర్తింపజేశారు. దీనిలో భాగంగా పాత కార్ల విక్రయాలపై ఇప్పటికే ఉన్న 12 శాతం పన్నును 18 శాతానికి పెంచారు. నిబంధనల ప్రకారం 1200 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం, 4 వేల ఎంఎం కంటే ఎక్కువ పొడవైన పెట్రోల్ కార్లు, 1500 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం, 4 వేల ఎంఎం కంటే పొడవైన డీజిల్ కార్లతో పాటు ఎలక్ట్రిక్ కార్లపై కూడా ఇప్పటి వరకూ 12 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు. దీని పొడిగిస్తూ కొత్తగా నిర్ణయం తీసుకున్నారు.

జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోవడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. పాత కార్లలపై 18 శాతం పన్ను వసూలు చేస్తారన్నది నిజమే. అయితే ఇది వ్యక్తిగతంగా కార్లను విక్రయించిన వారికి వర్తించదు. కేవలం పాత కార్లను అమ్మే డీలర్లపైనే పడుతుంది. అంటే ఒక వ్యక్తి మరో వ్యక్తికి తన కారును విక్రయిస్తే ఎలాంటి పన్ను కట్టనవసరం లేదు. అమ్మేవారు, కొనేవారికి కూడా నిబంధన వర్తించదు. కానీ సెకండ్ హ్యాండ్ కార్లను అమ్మే డీలర్ల నుంచి వాహనాన్ని కొనుగోలు చేస్తే మాత్రం తప్పనిసరిగా కట్టాలి.

పాత కారును విక్రయించినప్పుడు వచ్చిన లాభంపైనే డీలర్లు జీఎస్టీ కట్టాల్సి ఉంటుంది. అంతే కానీ ఆ కారును అమ్మిన మొత్తంపై కాదు. ఉదాహరణకు ఒక వ్యక్తి రూ.10 లక్షలకు కారును కొనుగోలు చేశాడు. కొంత కాలం వాడిన తర్వాత దాన్ని రూ.8 లక్షలకు ఒక డీలర్ కు విక్రయించాడు. అనంతరం డీలర్ ఆ కారును రూ.9 లక్షలకు మరో వ్యక్తి అమ్మాడు. ఆ సమయంలో డీలర్ కు వచ్చిన లాభం రూ.లక్షపైనే 18 శాతం జీఎస్టీ కట్టాలి. ఒక వేళ ఆ కారును కొనడానికి ఎవ్వరూ ఆసక్తి చూపడం లేదు. దీంతో డీలర్ దాన్ని రూ.8 లక్షల కంటే తక్కువకు అమ్మేశాడు. ఈ లావాదేవీలో అతడికి నష్టం వచ్చింది. కాబట్టి జీఎస్టీ కట్టనవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సెకండ్ హ్యాండ్ కార్ల పరిశ్రమను దెబ్బతీస్తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# జేజేఎస్ 2024కి 50,000 మంది సందర్శకులు హాజరు




నాలుగు రోజుల పాటు జరిగిన 'ది డిసెంబర్ షో' - జైపూర్ జ్యువెలరీ షో (జేజేఎస్) సోమవారం గ్రాండ్ ఫినాలేతో ముగిసింది. జెఇసిసిలో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 50,000 మంది సందర్శకులు మరియు వ్యాపారులు స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే, నిర్వాహకులు మరియు ఎగ్జిబిటర్లు తమకు లభించిన ఉత్సాహభరితమైన మరియు సానుకూల ప్రతిస్పందనతో సంతృప్తి చెందారు, ఇది షో యొక్క మరొక విజయవంతమైన ఎడిషన్ను సూచిస్తుంది. అసాధారణ విజయాలను పురస్కరించుకుని ముగింపు సభతో కార్యక్రమం ముగిసింది. పెర్ల్ అకాడమీ ఉత్తమ ఇన్ స్టిట్యూట్ డిస్ ప్లేగా ట్రోఫీని గెలుచుకుంది. బెస్ట్ బూత్ అవార్డ్స్, బెస్ట్ యంగ్ ఉమెన్ అచీవర్స్ అవార్డులు కూడా దక్కాయి. అదనంగా, రూబీ రీడిఫైన్ ఒక ప్రత్యేకమైన డిజైన్ పోటీని నిర్వహించింది, ట్రెండీ మరియు ఫ్యూచరిస్టిక్ శైలులలో అసాధారణ కోతలు లేదా రూపాలతో రూబీ జెమ్స్ను ఉపయోగించి ఆభరణాలను సృష్టించమని పాల్గొనేవారికి సవాలు విసిరింది. మాన్వీ గుప్తా మొదటి స్థానంలో, సోనాల్ లఖేరా రెండో స్థానంలో, హ్యాపీ శ్యాముఖా, కార్తీ ఖబియా మూడో స్థానంలో నిలిచారు. జేజేఎస్చైర్మన్ విమల్ చంద్ సురానా మాట్లాడుతూ జైపూర్ జ్యువెలరీ షో ఈ ఏడాది సరికొత్త శిఖరాలకు చేరుకుందని, అత్యధిక బూత్ లు, రికార్డు స్థాయిలో కొనుగోలుదారులు హాజరయ్యారని తెలిపారు. ఇది ఒక అద్భుతమైన వేదికగా కొనసాగుతోంది, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ గొప్ప వ్యాపార అవకాశాలను నిర్ధారిస్తుంది. జేజేఎస్ రాబోయే ఎడిషన్ 2025 డిసెంబర్ 19 నుంచి 22 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జేజేఎస్ కార్యదర్శి రాజీవ్ జైన్ మాట్లాడుతూ ఈ ఏడాది జైపూర్ జ్యువెలరీ షోకు నాలుగు రోజుల్లో 50 వేల మంది వచ్చారని, 7,915 మంది ఔట్ స్టేషన్ రిజిస్ట్రేషన్లు, 593 మంది అంతర్జాతీయ హాజరయ్యారని తెలిపారు. హాంకాంగ్, యుఎస్ఎ, రష్యా, ఆర్మేనియా, జార్జియా, యుఎఇ, కజకిస్తాన్, టర్కీ మరియు ఉజ్బెకిస్తాన్తో సహా ప్రపంచవ్యాప్తంగా కొనుగోలుదారులకు ఆతిథ్యం ఇవ్వడం ఈ కార్యక్రమాన్ని పెద్దదిగా మరియు మెరుగ్గా చేసింది, ఆభరణాలలో ఉత్తమమైన వాటికి కేంద్రంగా జైపూర్ స్థానాన్ని బలోపేతం చేసింది. రష్యా, థాయ్ లాండ్ ప్రతినిధుల పర్యటన ఈ ఏడాది జేజేఎస్ కు మరో ప్రత్యేకత అని ఆయన తెలిపారు. జేజేఎస్ అవార్డ్స్ లో వాణి కపూర్ అతిథిగా పాల్గొనగా, నందిని గుప్తా నెట్ వర్కింగ్ డిన్నర్ కు హాజరయ్యారు.

# బ్యాంకుల్లో తక్కువ వడ్డీ రేట్లు

పదవీ విరమణ తర్వాత, ఆర్థిక ప్రణాళికలు మరింత ముఖ్యమవుతాయి. సీనియర్ సిటిజన్లు తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు జాగ్రత్తగా పెట్టుబడులను ఎంపిక చేయాలి. సాధారణంగా, పదవీ విరమణ తర్వాత వారు తమ పొదుపుపై పూర్తిగా ఆధారపడతారు. ఈ సందర్భంలో, నిర్దిష్ట రాబడిని ఇవ్వగలిగే, తక్కువ రిస్కో కూడిన పెట్టుబడులు ముఖ్యమైనవి. అందుకే, ఫిక్స్ డిపాజిట్లు ( అనేది సీనియర్ సిటిజన్లకు అత్యంత విశ్వసనీయమైన, గ్యారెంటీ లాభాలను అందించే పెట్టుబడిగా మారాయి.

సీనియర్ సిటిజన్లకుఎఫ్డి వడ్డీ రేట్లు: సీనియర్ సిటిజన్ల కోసం బ్యాంకులు ప్రత్యేకంగా వడ్డీ రేట్లు ప్రకటించాయి. 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు ఈ వడ్డీ రేట్లు పొందగలుగుతారు. ఈ రేట్లు డిసెంబర్ 2024 నాటికి అప్డేట్ చేయబడ్డాయి మరియు రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై వర్తిస్తాయి.

**కింద ఇచ్చిన జాబితాలో కొన్ని ప్రముఖ బ్యాంకుల యొక్క ఫిక్స్ డిపాజిట్ వడ్డీ రేట్లు ఉన్నాయి:**

యాక్సిస్ బ్యాంక్- 7.75%, డిసిబి బ్యాంక్ - 7.90%, ఫెడరల్ బ్యాంక్ - 7.75%, హెడిఎఫ్సి బ్యాంక్ - 7.50%, ఐసిఐసిఐ బ్యాంక్ - 7.50%, ఇండస్ఇండ్ బ్యాంక్ - 7.75%, కరూర్ వైశ్యా బ్యాంక్ - 7.50%, ఆర్బిఎల్ బ్యాంక్ - 7.60%, ఎస్బిఎం బ్యాంక్ - 8.25%, యస్ బ్యాంక్ - 8.00%, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - 7.50%.

**వడ్డీ రేట్లు:** బ్యాంక్ ఆఫ్ బరోడా - 7.40%, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - 7.00%, కెనరా బ్యాంక్ - 7.20%, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ - 7.00%, పంజాబ్ నేషనల్ బ్యాంక్ -7.00%, యూనియన్ బ్యాం క్ ఆఫ్ ఇండియా - 7.00%, %ఐదీూ% బ్యాంక్ - 7.00%, ధనలక్ష్మి బ్యాంక్- 7.10%, ఐటిబిఐ బ్యాంక్ - 7.00%, ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్- 7.25%, జమ్ముకాశ్మీర్ బ్యాంక్ - 7.00%, కర్ణాటక బ్యాంక్- 7.00%, తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్- 7.00%




**అర్హతలు:** 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నివాసి వ్యక్తులు సీనియర్ సిటిజన్ ఎఫ్డి కోసం అర్హులుగా పరిగణించబడతారు. ఎన్ఆర్ఐ లేదా ఎన్ఆర్ఓ ఖాతాల ద్వారా ఎన్ఆర్ఐ సీనియర్ సిటిజన్లు వీటికి అర్హులు.

**కావాల్సిన డాక్యుమెంట్స్:**

1. సీనియర్ సిటిజన్ %×ణ% కార్డ్ లేదా వయస్సు రుజువు పత్రాలు
2. ఆధార్ కార్డ్
3. పాస్పోర్ట్
4. పాన్ కార్డ్
5. ఛాయాచిత్రం
6. టెలిఫోన్ బిల్లు లేదా విద్యుత్ బిల్లు
7. బ్యాంక్ స్టేట్మెంట్ (చెక్తో)

**ఫిక్స్ డిపాజిట్లు:** సీనియర్ సిటిజన్లకు పెట్టుబడుల సరైన ఎంపిక. సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేట్లలో ఉన్న వేరియేషన్లు, ఆర్థిక సంక్లిష్టతలను పరిగణనలోకి తీసుకుని, %ఖీణ%లు ఒక మంచి పెట్టుబడి మార్గం అవుతాయి. మీరు అత్యధిక వడ్డీని పొందడానికి, మీకు అనుకూలమైన బ్యాంకు ఎంచుకోవడం, వివిధ రేట్లను పరిశీలించడం అవసరం. సమయం ఆసన్నం కావడంతో, ఆర్థిక భద్రత కోసం అనుకున్న రాబడిని పొందేందుకు %ఖీణ%లు సరైన మార్గం అవుతాయి.

# కాసింత పెరిగిన బంగారం ధరలు



దేశంలో బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. మంగళవారం 10 గ్రాముల బంగారం ధర రూ.78,250 ఉండగా, బుధవారం నాటికి రూ.70 పెరిగి రూ.78,320కు చేరుకుంది. సోమవారం కిలో వెండి ధర రూ.90,105 ఉండగా, బుధవారం నాటికి రూ.50 పెరిగి రూ.90,155కు చేరుకుంది.

హైదరాబాద్లో పది గ్రాముల బంగారం ధర రూ.78,320గా ఉంది. కిలో వెండి ధర రూ.90,155గా ఉంది.

విజయవాడలో పది గ్రాముల పసిడి ధర రూ.78,320గా ఉంది. కిలో వెండి ధర రూ.90,155గా ఉంది.

విశాఖపట్నంలో 10 గ్రాముల పుత్తడి ధర రూ.78,320గా ఉంది. కిలో వెండి ధర రూ.90,155గా ఉంది.

ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.78,320గా ఉంది. కిలో వెండి ధర రూ.90,155గా ఉంది.

**స్పాట్ గోల్డ్ ధర?** అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు కూడా స్థిరంగా ఉన్నాయి.. మంగళవారం ఔన్స్ గోల్డ్ ధర 2,618 డాలర్లగా ఉండగా, మంగళవారం నాటికి 1 డాలర్ తగ్గి 2,617 డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం ఔన్స్ సిల్వర్ ధర 29.62 డాలర్లుగా ఉంది.

**పెట్రోల్, డీజిల్ ధరలు :** : తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.45గా ఉంది. డీజిల్ ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ.108.27గా ఉంది. డీజిల్ ధర రూ.96.16గా ఉంది. దిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.94.76గా ఉంటే, డీజిల్ ధర రూ.87.66గా ఉంది

# కార్లపై నమ్మలేని ఆఫర్లు



సొంత కారు అనేది ప్రతి మధ్య తరగతి కుటుంబాల కలగా ఉంటుంది. ప్రస్తుతం డిసెంబర్ నెలాఖరున మనం ఉన్నాం. ఈ నేపథ్యంలో కొత్త ఏడాది కొత్త మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్తో కార్లను అమ్మకాలు జోరుగా ఉంటాయి. అయితే కంపెనీలు ఓల్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్తో ఉండే కార్లపై ఆఫర్లు ఇస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ బసాల్ట్ సిట్రోయెన్ సీ-3 కారుపై ఇలాంటి ఆఫర్నే ప్రకటించింది. సిట్రోయెన్ కంపెనీ 2023, 2024 మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్ల స్టాక్లను క్లియర్ చేయడానికి ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ బసాల్ట్, ఎయిర్స్, సీ-3 మోడళ్లపై భారీ ప్రయోజనాలను అందిస్తోంది. ఈ ప్రయోజనాలు డిసెంబర్ 31, 2024 లోపు కార్లు కొన్న వారికి మాత్రమే అందుబాటులో ఉంటాయి. బసాల్ట్ కూపే ప్రస్తుతం రూ. 80,000 వరకు ప్రయోజనాలతో అందుబాటులో ఉంది. మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్ 2024 మోడల్స్ పరిమిత స్టాకుకు మాత్రమే ఈ తగ్గింపు వర్తిస్తుంది. ఎంట్రీ-లెవల్ సీ-3కు రూ. 1 లక్ష వరకు ప్రయోజనాలతో అందిస్తున్నారు. ఈ ప్రయోజనాలు మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్ 2023 వాహన స్టాక్ కు వర్తిస్తాయి. సిట్రోయెన్ బసాల్ట్, ఎస్యూవీ కూపే, భారతదేశంలో రూ. 7.99 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తోంది. దీని టాప్-స్పెక్ మోడల్ ధర రూ. 13.95 లక్షలు.

# కార్ ఇన్సూరెన్స్ తీసుకోవాలా?

చాలా మంది ఇష్టంగా కారు కొనుక్కుంటారు. దానికి ఇన్సూరెన్స్ను చేయించు కుంటారు. ఈ వాహన బీమా- రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు చాలా ఉపయోగపడుతుంది. ఈ క్రమంలో కారు ఇన్సూరెన్స్ను కొనుగోలు చేసేటప్పుడు పరిగణినలోకి తీసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**ఇన్సూరెన్స్ కవరేజ్ రకాలు :** కారు కొనాలని అనుకునేవాళ్లు కచ్చితంగా థర్డ్ పార్టీ, సమగ్ర వాహన బీమా గురించి తెలుసుకోవాలి. ఈ రెండింటి మధ్య తేడాలను సమగ్రంగా పరిశీలించాలి. సాధ్యమైనంతవరకు సమగ్ర వాహన బీమాను తీసుకోవడమే మంచిది.

**థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ :** అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాహనం, దాన్ని నడిపే వ్యక్తికి కాకుండా ఇతరులకు ఏదైనా నష్టం వాటిల్లినప్పుడు పరిహారం ఇచ్చేదే థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్. శారీరక గాయాలు, మరణం, ఆస్తి నష్టం వంటివి దీనిలో కవర్ అవుతాయి. సొంత వాహనానికి జరిగే నష్టం మాత్రం దీనిలోకి రాదు. చట్ట ప్రకారం అందరూ ఈ బీమాను తీసుకోవడం తప్పనిసరి.

**సమగ్ర బీమా :** విస్తృత బీమా ప్రయోజనాలు కల్పించేది సమగ్ర వాహన బీమా. ప్రమాదం, దొంగతనం, వరదలు, అగ్ని ప్రమాదం, ప్రకృతి వైపరీత్యాలు, థర్డ్ పార్టీకి వాటిల్లిన నష్టాన్నీ ఇది భర్తీ చేస్తుంది.

**యాడ్ ఆన్ :** ప్రామాణిక పాలసీకి మరికొన్ని అదనపు భద్రతను జోడించుకోవడం మంచిదే. జీరో తరుగు, రోడ్ సైడ్ అసిస్టెన్స్, ఇంజిన్ ప్రొటెక్షన్, వ్యక్తిగత ప్రమాదం వంటి ఆప్షన్లను ఎంచుకుంటే అదనపు భద్రత తోడైనట్లే. వీటితో ప్రీమియం పెరిగినా, అత్యవసర సమయంలో విలువైన ప్రయోజనాలను అందిస్తాయి.

**పాలసీ మినహాయింపులు :** మెకానికల్ బ్రేక్ డౌన్లు, చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ప్రమాదం తర్వాత ఇంజిన్ వైఫల్యం వంటివాటికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ అవ్వదు.

**క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో :** క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో అధికంగా ఉన్న బీమా సంస్థలను ఎంచుకుంటే పాలసీ క్లెయిమ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకపోవచ్చు. పాలసీ నాణ్యతను అంచనా వేయడానికి సీఎస్ఆర్ నిష్పత్తి ఒక ప్రమాణం. అందుకే పలు బీమా సంస్థలు అందిస్తున్న సీఎస్ఆర్ను పరిశీలించండి.

**మినహాయింపులు :** మినహాయింపు అంటే పాలసీదారుడు క్లెయిమ్ సమయంలో తన వాటాను కూడా కొంత శాతాన్ని చెల్లిస్తారు. పాలసీ రెన్యువల్ సమయంలో స్వచ్ఛంద మినహాయింపును ఎంచుకోవడం వల్ల బీమా ప్రీమియం కొద్దిగా తగ్గుతుంది. కానీ, క్లెయిమ్ సమయంలో ఈ మేరకు మొత్తాన్ని మీరు సొంతంగా చెల్లించుకోవాల్సి ఉంటుంది. అందువల్ల ఈ మినహాయింపును జాగ్రత్తగా ఎంచుకోండి.

**నెట్వర్క్ గ్యారేజీలు :** ఆరోగ్య బీమా సంస్థల పరిధిలో ఎలా నెట్వర్క్ హాస్పిటల్స్ ఉంటాయో, కారు బీమా సంస్థల పరిధిలో నెట్ వర్క్ గ్యారేజీలు ఉంటాయి. బీమా సంస్థలతో అనుసంధానం అయి ఉండే వీటిని నెట్వర్క్ గ్యారేజీలు అంటారు. బీమా చేసిన వ్యక్తి దగ్గర డబ్బు తీసుకోకుండానే క్లెయిమ్ను వచ్చినపుడు గ్యారేజ్ వద్ద కార్లు రిపేర్ చేస్తాయి. రిపేరింగ్ ఖర్చును బీమా సంస్థ భరిస్తుంది. దీంతో రిపేర్ కోసం ముందస్తు చెల్లింపు, రీయింబర్స్మెంట్ కోసం వేచి ఉండాల్సిన అవసరం ఉండదు.

**నో క్లెయిమ్ బోనస్ :** బీమా తీసుకున్న తర్వాత ఏడాదిలో ఒక్కసారి కూడా దాన్ని వినియోగించుకోకపోతే నో క్లెయిమ్ బోనస్ పొందొచ్చు. దీంతో తర్వాతి ఏడాది ప్రీమియంలో రాయితీ లభిస్తుంది. దాదాపు 50 శాతం వరకు రాయితీ పొందొచ్చు. మీరు బీమా సంస్థలను మార్చినా, పాలసీని గడువు కన్నా ఆలస్యంగా రెన్యువల్ చేసినా ఈ రాయితీ రాదు.

**ప్రీమియం వర్సెస్ కవరేజ్ బ్యాలెన్స్ :** ప్రీమియం ఆధారంగా ఇన్సూరెన్స్ పాలసీని ఎంచుకోవద్దు. చౌకైన పాలసీకి తగిన కవరేజ్ ఉండకపోవచ్చు.

**పాలసీ నిబంధనలు, షరతులు :** మీరు కారు ఇన్సూరెన్స్ను తీసుకున్నప్పుడు బీమా సంస్థ నియమ, నిబంధనలను పూర్తిగా చదవండి. బీమా కవరేజీ, డాక్యుమెంటేషన్ తదితర వివరాలను తెలుసుకోండి. లేదంటే బీమా క్లెయిమ్ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

## మహా కుంభమేళా కోసం.. అండర్ వాటర్ డ్రోన్లు



ప్రయాగ : ప్రయాగ్రాజ్లో జరిగే మహా కుంభమేళా కోసం ఉత్తర్ప్రదేశ్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈక్రమంలో గంగానదిలో అండర్వాటర్ డ్రోన్లు అధికారులు పరీక్షించారు. "మహాకుంభ్ను విజయవంతం చేసేందుకు యూపీ ప్రభుత్వం కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తోంది. తొలిసారిగా అండర్వాటర్డ్రోన్ను పరీక్షించాం. ఇది నీటి అడుగున ఉన్న వస్తువులను గుర్తించగలదు. ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే డైవర్ల సాయంతో ఆ ప్రాంతానికి చేరుకోవడానికి వీలుకలుగుతుంది" అని అధికారులు మీడియాకు వెల్లడించారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ఈ మహా కుంభమేళా కొనసాగనుంది.

ప్రతి 12 సంవత్సరాలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది యాత్రికులు ప్రయాగ్రాజ్కు చేరుకుంటారు. ఈసారి దాదాపు 45కోట్ల మంది యాత్రికులు, సాధువులు, సన్యాసులు, పర్యటకులు రానున్నట్లు యూపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. "దీనిని స్వచ్ఛంగా, ఆరోగ్యంగా, సురక్షిత, డిజిటల్ కార్యక్రమంగా మార్చేందుకు యూపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. గతంలో కంటే అద్భుతంగా జరుగుతుంది" అని యూపీ జల్శక్తి మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ ఇటీవల వెల్లడించారు.

# ఘనంగా వాజ్ పేయీ శతజయంతి



- వాజ్ పేయీ కి నేతలు ఘన నివాళులు
- సేవలను గుర్తు చేసుకున్న నేతలు
- సదైవ్ అటల్ స్మారకం వద్ద నివాళులర్పించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిల్లీలోని 'సదైవ్ అటల్'ను బుధవారం ఉదయం సందర్శించారు.

**పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు**

ఈ క్రమంలో పూలమాలలు వేసి వాజ్పేయికి నివాళులర్పించారు. వాజ్పేయి స్మారకార్థం ఏర్పాటు చేసిన ప్రార్థనా సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో వాజ్పేయి సేవలను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత వాజ్పేయికి ఆయన దత్తపుత్రిక నమితా కౌల్ భట్టాచార్య సైతం నివాళులర్పించారు.

**'దేశ నిర్మాణం కోసం జీవితాన్ని అంకితం చేశారు'**

"మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయీ 100వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. బలమైన, స్వావలంబన, సంపన్నమైన దేశాన్ని నిర్మించడానికి వాజ్ పేయీ తన జీవితాన్ని అంకితం చేశారు. భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ఆయన దార్శనికత, లక్ష్యం కొనసాగుతుంది. గౌరవనీయులైన అటల్ బిహారీ వాజ్పేయి రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ దేశానికి కొత్త దిశను, వేగాన్ని అందించారు. ఆయన సహవాసం, ఆశీస్సులు నాకు లభించడం నా అదృష్టం" అని ప్రధాని మోదీ ఎక్స్లో పోస్టు చేశారు.

**'భారత జాతి గర్వించదగిన నేత వాజ్పేయి'**

మాజీ ప్రధాని వాజ్పేయి దూరదృష్టి వల్లే భారత్ ప్రపంచ దేశాలతో పోటీ పడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. వాజ్పేయి శత జయంతి సందర్భంగా ఎక్స్లో ఆయన పోస్ట్ చేశారు. 'భారతజాతి గర్వించదగిన నేత వాజ్పేయి. ఆయన దూరదృష్టి వల్లే ప్రస్తుతం మన దేశం ప్రపంచదేశాలతో పోటీ పడుతోంది. దేశం గురించి వాజ్పేయి ఆలోచించే తీరు విలక్షణమైనది. సంస్కరణల ప్రతిపాదనలపై వాజ్పేయి స్పందించిన తీరు ఎన్నటికీ మరచిపోలేను. ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నాను' అని ఎక్స్ లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పోస్ట్ చేశారు.

**'ఆయన జీవితం దేశానికే అంకితం'**

మాజీ ప్రధాని వాజ్పేయి జయంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారని కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. వాజ్ పేయీ రాజకీయాలలో గొప్ప ఆలోచనాపరుడని, ఆయన జీవితాన్ని దేశ ప్రతిష్ఠకు, సేవకు, అభివృద్ధికి అంకితం చేశారని కొనియాడారు. ఆయనతో కలిసి చాలా కాలం పని చేసే అవకాశం కూడా వచ్చిందని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో వాజ్పేయి కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

**'ఆయన అడుగుజాడల్లోనే '**

దేశానికి అటల్ బిహారీ వాజ్ పేయీ లాంటి నాయకుడు దొరకడం గర్వించదగ్గ విషయమని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. వాజ్పేయి అడుగుజాడల్లో నడుస్తామని పేర్కొన్నారు.

**వాజ్పేయి సంఘ సంస్కర్త, సాహిత్యవేత్త కూడా!**

అటల్ బిహారీ వాజ్పేయి రాజకీయ వేత్త మాత్రమే కాదు దేశభక్తుడు, సాహిత్యవేత్త, సంఘ సంస్కర్త కూడా అని కొనియాడారు కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ. ప్రస్తుత కాలంలోని రాజకీయ నాయకులు వాజ్పేయి అడుగుజాడలను అనుసరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆయన చేసిన పనులన్ని ప్రస్తుత ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేస్తున్నాయని కేంద్ర మంత్రి, అప్నాదళ్ నేత అనుప్రియా పటేల్ వ్యాఖ్యానించారు.

# మణిపూర్‌లో మళ్లీ హింస

### ఫూట్టిల్ గ్రామానికి అదనపు బలగాలు పంపిన కేంద్రం



ఇంఫాల్ : అల్లర్లతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్మ రోసారి భారీ కాల్పులతో దద్దరిల్లింది. రాష్ట్రంలోని ఇంఫాల్ ఈస్ట్ , కాంగ్పోక్పి జిల్లాల మధ్య ఉన్న అంతర్-జిల్లా సరిహద్దు గ్రామమైన ఫూట్టిల్ గ్రామంలో బుధవారం కాల్పులు జరిగినట్టు భద్రతా వర్గాలు తెలిపాయి. కొండల పై నుంచి సాయుధ వ్యక్తులు ప్రజలపై కాల్పులకు తెగపడ్డట్టు పేర్కొన్నాయి. ఈ ఘటన అనంతరం ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్టు తెలుస్తోంది. అయితే కాల్పుల్లో గాయపడ్డవారి గురించి స్పష్టమైన సమాచారాన్ని వెల్లడించలేదు. హింసాత్మక పరిస్థితుల దృష్ట్యా ప్రభావిత గ్రామమైన ఫూట్టిల్కు భారీగా భద్రతా బలగాలను పంపినట్టు తెలిపారు. కొద్ది రోజులుగా సాధారణ పరిస్థితులు నెలకొన్న రాష్ట్రంలో క్రిస్మస్ రోజే కాల్పులు జరగడంతో ఆందోళన నెలకొంది. కాగా, గతేడాది మే నుంచి మణిపూర్లో కుకీ , మైతీ తెగల మధ్య జాతి హింస నెలకొన్న విషయం తెలిసిందే. ఈ హింస కారణంగా ఇప్పటి వరకు 250 మందికి పైగా మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

### పార్లమెంటు వద్ద వ్యక్తి

## ఆత్మహత్యాయత్నం.. 90 శాతం కాలిన శరీరం



న్యూఢిల్లీ: కొత్త పార్లమెంట్ భవనం సమీపంలో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు. బుధవారం మధ్యాహ్నం 3:35గంటల ప్రాంతంలో పార్లమెంటు ఎదురుగా ఉన్న రైల్వే భవన్ వద్దకు వచ్చిన వ్యక్తి తనకు తానే పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. అనంతరం మెయిన్ గేటు వైపు నుంచి లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించినట్టు ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారి తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు బాధిత వ్యక్తిని రక్షించేందుకు అగ్నిమాపక యంత్రాన్ని వెంటనే ఘటనాస్థలికి పంపారు. అయితే అప్పటికే వ్యక్తి తీవ్రంగా కాలి గాయాలు కావడంతో స్థానికులు రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. ఆయన శరీరం 90 శాతం కాలిపోయినట్టు తెలిపారు. ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని ఉత్తరప్రదేశ్లోని బాగ్ పత్కు చెందిన జితేంద్ర )గా పోలీసులు గుర్తించారు. సూసైడ్కు పాల్పడటానికి గల కారణాలను వెల్లడించలేదు. అయితే బాగ్పత్లో అతనిపై 2021లో నమోదైన ఓ కేసు కారణంగా ఆయన కాస్త ఇబ్బందుల్లో ఉన్నట్టు సమాచారం.

# కెనడా కాలేజీలపై ఈడీ నిఘా



- కెనడా సరిహద్దు మీదుగా అమెరికాకు భారతీయుల అక్రమ తరలింపు
- పలువురు వ్యక్తులు, సంస్థలపై ఈడీ దర్యాప్తు
- విదేశాల్లో స్థిరపడాలని కోరుకునే భారతీయులను ట్రాప్ చేస్తున్నారని వెల్లడి
- భవేష్ పటేల్తో పాటు మరికొందరిపైనా మనీలాండరింగ్ చట్టం కింద కేసులు

న్యూఢిల్లీ : కెనడా సరిహద్దుల నుంచి అమెరికా లోకి భారతీయులను అక్రమంగా తరలించేందుకు సంబంధించి డబ్బులు చేతులుమారిన మనీలాండరింగ్ కేసులపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. ఇందులోభాగంగా కెనడాలోని కొన్ని కాలేజీలు, భారత సంస్థల పాత్రపై విచారణ చేపట్టినట్లు దర్యాప్తు సంస్థ వెల్లడించింది. 2022 జనవరి 19న గుజరాత్కు చెందిన ఓ కుటుంబం కెనడా సరిహద్దు నుంచి అక్రమంగా అమెరికాలోకి ప్రవేశిస్తున్న సమయంలో తీవ్రమైన శీతల వాతావరణం కారణంగా మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఆధారంగా చేసుకొని ఈడీ దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు భవేష్ పటేల్తో పాటు మరికొందరిపైనా మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది.

నిందితులు మానవులను అక్రమంగా తరలించే సంస్థలతో కలిసి కుట్ర పన్ని.. భారత ప్రజలకు మాయమాటలు చెప్పి వారిని దేశ సరిహద్దులు దాటిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాంటివారిని కెనడా మీదుగా అమెరికాకు అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం కెనడా, అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని, విదేశాల్లో స్థిరపడాలని కోరుకునే భారతీయులను ట్రాప్ చేస్తున్నట్లు తమ దర్యాప్తులో కనుగొన్నామన్నారు. ఈ వ్యవహారంలో ఒక్కో వ్యక్తి నుంచి రూ.55 - రూ.60 లక్షల వరకు వసూలుచేసినట్లు వెల్లడించారు.

కానీ, విద్యార్థి వీసాపై కెనడాకు వెళ్లినవారు అక్కడి విశ్వవిద్యాలయాల్లో చేరట్లేదన్నారు. దీంతో కాలేజీలు వారి నుంచి తీసుకున్న అడ్మిషన్ ఫీజును తిరిగి ఆయా వ్యక్తుల ఖాతాల్లో జమ చేసేవారని తెలిపారు. అలా వెళ్లినవారు చట్టవిరుద్ధంగా కెనడా యూఎస్ సరిహద్దును దాటుతున్నారని తెలిపారు. దీనికి సంబంధించిన సమాచారం కోసం ఈ కేసులో ముంబయి, నాగ్పుర్, గాంధీనగర్ వంటి 8 ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నట్లు ఏజెన్సీ తెలిపింది. విదేశాల్లోని యూనివర్శిటీల్లో భారతీయులకు ప్రవేశం ఇప్పించడానికి ముంబయి, నాగ్పుర్ ఉన్న రెండు సంస్థలు పని చేస్తున్నట్లు గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. వీరు ఏటా దేశంలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 35వేల మంది విద్యార్థులను దేశం దాటిస్తున్నారని తెలిపారు.

# ఏ క్షణమైనా ఢిల్లీ సీఎం అతిషి అరెస్టు



- మాజీ సిఎం ' అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు..!

ఢిల్లీలో ఆప్ వర్సెస్ బీజేపీగా మారింది రాజకీయం.. కొద్దిరోజులుగా అక్కడ ఆప్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బీజేపీ తీవ్ర విమర్శలు చేస్తోంది. అయితే దీనికి కౌంటర్ ఇస్తూ ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ ఓ సంచలన బాంబ్ పేల్చారు. తర్వలో అతిషిని అరెస్ట్ చేస్తారంటూ అనుమానం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి.

ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫేక్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిని త్వరలో అరెస్ట్ చేయనున్నారని ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. అతిషి అరెస్ట్ కంటే ముందుకు కొందరు నేతల ఇళ్లలోనూ సోదాలు చేస్తారంటూ ఆరోపించారు. ఆప్ ప్రకటించిన మహిళా సమ్మాన్ యోజన, సంజీవ ని యోజన పథకాలపై ప్రజల్లో ఆదరణ దక్కడంతో కొందరు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని మండిపడ్డారు. ఇటీవల ఈడీ, సిబిఐ,ఐటి సమావేశం జరిగింది. త్వరలో తమ నాయకులందరిపై దాడి ఉంటుంది. రవాణా శాఖలో అతిషీపై ఫేక్ కేసు కూడా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఆమెను అరెస్ట్ చేసి, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మమ్మల్ని ఆపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కేజ్రీవాల్ ఆరోపించారు.

ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు బీజేపి కి మింగుడు పడడం లేదని కేజ్రీవాల్ విమర్శించారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవనీ యోజనా స్కీమ్లు వాళ్లను కలవర పెడుతున్నాయని, అందుకే తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమను దెబ్బ తీసేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారంటూ ఆరోపించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వరుసగా నాలుగోసారి ఢిల్లీ పీఠాన్ని కైవశం చేసుకోవాలని ఆప్ పట్టుదలగా ఉంది. ఈ టైమ్లో.. ఆప్-బీజేపిల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత పరిస్థితి ఉంది. ఏకంగా సిఎం పైనే ఫేక్ కేసు పెట్టి అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారంటూ.. మాజీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించడం సంచలనంగా మారింది.

రవాణా శాఖకు సంబంధించిన ఏదో ఒక విషయంలో తనపై ఫేక్ కేసు పెడుతున్నట్లు సమాచారం అందిందని ఢిల్లీ సీఎం అతిషి తెలిపారు. నిజాయితీగా పనిచేశామని, నిజం బయటకు వస్తుందన్నారు. న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉంది. ఏది ఫేక్ కేసు అయినా నిజమే గెలుస్తుందని అతిషి స్పష్టం చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేసి అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న ప్రతి దాన్ని ఢిల్లీ ప్రజలు గమనిస్తున్నారని, బీజేపీకి ప్రజలే సమాధానం చెబుతారని అతిషి స్పష్టం చేశారు.

# శబరిమలలో మండల పూజ

### అయ్యప్ప సన్నిధానా నికి చేరు బకున్న 'తంగ అంకి'



తిరువనంతపురం: శబరిమల లో అయ్యప్ప స్వామి మండల పూజ ) గురువారం రోజు జరగనుంది. నవంబరు 16న ప్రారంభమైన మండల పూజ సీజన్ డిసెంబరు 26న సన్నిధానంలో జరిగే ప్రత్యేక పూజలతో ముగియనుంది. గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 గంటల మధ్య శబరిమల అయ్యప్ప ఆలయ ప్రధాన పూజారి కందారరు రాజీవారు మండల పూజను నిర్వహిస్తారు. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో కేరళీయులు కూడా పెద్దసంఖ్యలో అయ్యప్ప స్వామి మండలపూజకు తరలి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ట్రావన్కోర్ దేవస్వం బోర్డు(టీడీబీ) అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. అదనపు పోలీసు బలగాలను రంగంలోకి దింపారు. మండల పూజ, అయ్యప్ప స్వామికి నెయ్యితో అభిషేకం నిర్వహించిన అనంతరం అయ్యప్ప ఆలయ పోర్టల్స్ అన్నీ బంద్ అవుతాయి. గురువారం రాత్రి 11 గంటల నుంచి అవి పనిచేయవు. మకర విలక్కు పండుగ సందర్భంగా శబరిమల ఆలయం డిసెంబరు 30న సాయంత్రం తిరిగి తెరుచుకుంటుంది. స్వామివారి సన్నిధానంలో జనవరి 14న ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**తంగఅంకి అంటే..** మండల పూజల్లో అత్యంత కీలకమైన ఘట్టం తంగఅంకి కార్యక్రమం. అరన్ములలోని పార్థసారథి ఆలయం నుంచి ఈ నెల 22న ఉదయం 7గంటలకు ప్రారంభమైన తంగఅంకి రథం.. బుధవారం సాయంత్రం శబరిమల అయ్యప్ప సన్నిధానానికి చేరుకుంది. తంగఅంకి రథంలో తీసుకొచ్చిన బంగారు ఆభరణాలను అయ్యప్ప స్వామికి అలంకరించారు. శబరిమల పుణ్యక్షేత్రంలో కొలువైన అయ్యప్ప స్వామి విగ్రహానికి అలంకరించే పవిత్ర బంగారు ఆభరణాలనే తంగఅంకి అని పిలుస్తారు. 1970వ దశకంలో 453 సవర్ల బరువున్న బంగారు ఆభరణాలను అయ్యప్పకు ట్రావన్ కోర్ సంస్థానం సమర్పించింది. ఈ ఆభరణాలను అరన్ముల పార్థసారథి ఆలయంలో భద్రపరుస్తుంటారు.

### బీజేపీ ప్రభుత్వాల అభివృద్ధిని

# ఇతరుల పాలనతో పోల్చొద్దు

- కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన
- రెండు నదుల నీటిని ప్రాజెక్టు నమూనాలో పోసిన మోదీ
- నదుల అనుసంధానం ద్వారా లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి
- మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో శంకుస్థాపన కార్యక్రమం
- ప్రధాని మోడీ బుధవారం మధ్యప్రదేశ్లో పర్యటన




పన్నా టైగర్ రిజర్వ్లోని కెన్ నదిపై 77 మీటర్ల ఎత్తు మరియు 2.13 కిలోమీటర్ల పొడవు గల దౌధన్ ఆనకట్ట, రెండు సొరంగాలు నిర్మించనున్నారు.

ఖజురహో : బీజేపీ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని ఇతర పార్టీల పాలనతో పోల్చవద్దని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ బుధవారం మధ్యప్రదేశ్లో పర్యటించారు. ఈ సందర్భంగా కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఖజురహోలో జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మధ్యప్రదేశ్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిందని తెలిపారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధి కొత్త రూపు సంతరించుకుందన్నారు. రూ.వేల కోట్ల విలువైన కార్యక్రమాలు మొదలయ్యాయని తెలిపారు. నేడు కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు శంకుస్థాపన జరిగిందని చెప్పారు. దేశాభివృద్ధిలో వాజ్పేయ్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. సుశాసన్ దినోత్సవం ప్రభుత్వానికి ఒక్కరోజు కార్యక్రమం కాదని.. అది తమ గుర్తింపు అని పేర్కొన్నారు.దేశ ప్రజలు హ్యాట్రిక్గా కేంద్రంలో ఎన్డీయే సర్కారును ఎన్నుకున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశంలోని మేధావులు కొన్ని ప్రమాణాలను తీసుకుని.. కాంగ్రెస్, లెఫ్ట్, కుటుంబ, సంకీర్ణ పార్టీల పాలనలో ఏం పనులు జరిగాయి..? బీజేపీ ఉన్న చోట్ల అభివృద్ధి ఎలా జరిగిందో విశ్లేషించాలని కోరారు. బీజేపీ ప్రజల కోసం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు ఎంత వరకు చేరాయి అన్నదే ప్రామాణికం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం అభివృద్ధి ప్రకటనల హడావుడికే పరిమితం అయిందని ధ్వజమెత్తారు

కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 103 మెగావాట్ల జలవిద్యుత్, 27 మెగావాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 2,000 గ్రామాలకు చెందిన దాదాపు 7.18 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. రైతులకు సాగునీరు పుష్కలంగా అందడంతో పాటు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు అందుతుంది. ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంతో పాటు టూరిజం కూడా అభివృద్ధి చెంది కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. ప్రాజెక్ట్ కింద

## నిధుల కేటాయింపు వేగవంతం చేయండి

### ప్రధాని మోడీ ఏపీ సీఎం చంద్రబాబు భేటీ



న్యూఢిల్లీః దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. బుధవారం సాయంత్రం ప్రధాని మోదీతో భేటీ అయిన చంద్రబాబు.. పలు కీలక అంశాలపై చర్చించారు.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పోలవరం ప్రాజెక్టుకి నిధులు, అమరావతికి రైల్వే లైన్, కేంద్ర సంస్థల తరలింపు వంటి అంశాలపై చర్చించారు. ఏపీ కీలక ప్రాజెక్టులకు నిధుల అంశంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధానిని కోరారు. ఏపీ ఆర్థిక పరిస్థితులు రాష్ట్ర అభివృద్ధికి సహకారం అంశాలను..ప్రధాని మోదీ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు.

అమరావతి రాజధానికి బడ్జెట్లో ప్రతిపాదించిన రూ.15 వేల కోట్ల సాయాన్ని వేగవంతం చేయాలని కోరారు. విశాఖ రైల్వే జోన్ శంకుస్థాపనకు రావాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరారు.. పోలవరం నిర్మాణానికి సహకారంతో పాటు వరద సెస్కు అనుమతి ఇవ్వాలని కోరారు.

ప్రధానితో భేటీ అనంతరం కేంద్రమంత్రులు అమిత్షా, నిర్మలా సీతారామన్తో సమావేశం అయ్యారు. అమరావతి అభివృద్ధికి ఆర్థికంగా తోడ్పాటు అందించడంతో పాటు..పెండింగ్ నిధులు విడుదల పైన కేంద్ర ఆర్థిక మంత్రితో చంద్రబాబు డిస్కస్ చేశారు. ఇలా రోజంతా కీలకనేతలతో పలు అంశాలపై చంద్రబాబు కీలక చర్చలు జరిపారుఢిల్లీ టూర్లో భాగంగా బుధవారం ఉదయం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రీయ స్మృతిస్థల్కు చేరుకున్నారు.. కేంద్ర పెద్దలు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలతో కలిసి వెళ్లిన చంద్రబాబు.. సదైవ్ అటల్ ఘాట్ దగ్గర దివంగత ప్రధాని వాజ్పేయి పుష్పాంజలి ఘటించారు. కాసేపు అక్కడే ఉండి ప్రార్థనా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
గురువారం
26 డిసెంబర్ 2024



# మెదక్ చర్చిలో మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రేమ, సహనం, త్యాగం, దాతృఎత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైవు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం మనందరికీ ఆదర్శనీయమైనదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ గారు అన్నారు.

బుధవారం మెదక్ చర్చి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పండుగను వురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. తన జీవనవిధానం ద్వారా అత్యుత్తమ జీవన విలువలను నెలకొల్పిన ఏసుక్రీస్తు సర్వకాలాల్లోనూ ఆరాధ్యనీయుడని మంత్రి పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగం ప్రవచించిన లౌకికవాద స్ఫూర్తితో సర్వమానవ సమానత్వం అనే భావనను అంతఃకరణశుద్ధితో అమలుచేస్తున్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దళిత క్రిస్టియన్లకు ఎంతో ఊరటనిస్తున్నాయని మంత్రి తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో శాంతిని, సంతోషాన్ని, సమృఎద్ధిని తీసుకురావాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు

# నేడు సీఎం రేవంత్‌తో సినీప్రముఖుల భేటీ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సినీ ప్రముఖులు కలవనున్నారు. డిసెంబర్ 26న ఇండస్ట్రీలోని పలువురు ప్రముఖులు, దర్శకనిర్మాతలు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం కానున్నారని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్ తెలిపారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ను నిర్మాత దిల్ రాజ్, నిర్మాత అల్లు అరవింద్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిని టాలీవుడ్ పెద్దలు కలవనున్నట్లు ప్రకటించారు దిల్ రాజ్. ఈ భేటీకి సంబంధించి ఇప్పటికే సీఎంవో నుంచి సైతం అనుమతి లభించిందని అన్నారు. ఇప్పటికే బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ. 1 కోటి.. డైరెక్టర్ సుకుమార్ రూ. 50 లక్షలు.. వుష్ప నిర్మాతలు రూ. 50 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, అల్లు అరవింద్, పలువురు నిర్మాతలు, దర్శకులు.. ప్రభుత్వం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, దామోదర రాజనర్సింహతోపాటు మరికొందరు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో తాజా పరిణామాలు, సినిమా పరిశ్రమ సమస్యలు, ఇండస్ట్రీ అభివృఎద్ధిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్య వారధిగా తాను ఉంటానని దిల్ రాజు అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన ఇండస్ట్రీలో రేవతి అనే మహిళ మరణించిన సంగతి తెలిసిందే. ఆమె కొడుకు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడగా.. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం దిల్ రాజు, అల్లు అరవింద్.. శ్రీతేజ్ ను పరామర్శించారు. అతడి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శ్రీతేజ్ తొందరగా కోలుకుంటున్నాడని.. 72 గంటల నుంచి వెంటిలేటర్ లేకుండా ఉన్నాడని నిర్మాత దిల్ రాజు తెలిపారు. అయితే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ ను ఇదివరకే పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బన్నీ మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చారు.

# నిస్వార్థ జీవి వాజ్‌పేయ్



హైదరాబాద్: మాజీ ప్రధాని వాజ్‌పేయీ భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయీ శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. వాజ్‌పేయీ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పని చేశారని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా.. ప్రజాతీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని కొనియాడారు.

అంబేడ్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్తున్న పార్టీ భాజపా అన్నారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అబద్ధాల్లో ఆ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. బడుగు, బలహీనవర్గాలు ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా ఉన్నాయని చెప్పారు.

రేవంత్‌రెడ్డి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు: భాజపా ఎంపీ లక్ష్మణ్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు వేషాన్ని వేసుకొని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని చెప్పారు. ఆ పార్టీ నేతలు భాజపా, కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి వెన్నుపోటు పొడిచి.. మీడియా ముందుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తానంటే ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. సైనికులను కూడా కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసి మాట్లాడుతోందని మండిపడ్డారు.





# మహిళలను మోసం చేసిన సర్కార్

- క్రైస్తవ సోదరులకు బీఆర్ఎస్ పార్టీకి పేగు సంబంధం ఉంది
- తెలంగాణ పోరాటంలో ప్రతి ఒక్క చర్చిలో ప్రార్థనలు జరిగాయి : ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మెదక్ చర్చిలో ఎమ్మెల్సీ కవిత ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రార్థనలు చేశానని, క్రైస్తవ సోదరులకు బీఆర్ఎస్ పార్టీకి పేగు సంబంధం ఉందన్నారు కవిత. తెలంగాణ పోరాటంలో ప్రతి ఒక్క చర్చిలో ప్రార్థనలు జరిగాయని, మెదక్ జిల్లా కల సాకారం అయిందంటే కారణం కేసీఆర్ అని ఆమె వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీ, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు మెదక్‌కి వచ్చాయని, అమ్మగారి ఊరు కాబట్టి మెదక్ కి రావాలని ఉంటుందన్నారు కవిత. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గోదావరి జలాలతో సింగూరు నింపి మెదక్ జిల్లాకి నీళ్లు తెచ్చారని, కాళేశ్వరం పనులు మెదక్ జిల్లాలో సగంలోనే నిలిచిపోయాయన్నారు ఎమ్మెల్సీ కవిత. ప్యాకేజీ 19 కింద జిల్లాలో పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని, కేసీఆర్ పై కోపంతో పనులు ఆపేయడం కరెక్ట్ కాదని ఆమె అన్నారు. ప్రభుత్వాలు మారినా పనులు ఆపడం సరైనది కాదని ఆమె వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కాలువ పనులను అపొద్దని మేము కోరుతున్నామని, సీఎం జిల్లాకి వస్తున్నారంటే ఆడబిడ్డగా మాకేమైన వరాలు ఇస్తాడేమో అనుకున్నామన్నారు. నెలకు 2500, తులం బంగారం ఇస్తాడేమో అని మహిళలు అనుకున్నారు..కానీ ఏమీ లేదని ఆమె అన్నారు. పింఛన్ 4 వేలు ఇస్తామన్నారు.. ప్రతి 18 ఏళ్ల ఆడపిల్లకు స్కూటీ ఇస్తామన్నారు.. మహిళలను మోసం చేసిన సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని కవిత ఆరోపించారు. కేసీఆర్ కిట్లు అడబిడ్డలకు ఇస్తలేరని ఆమె మండిపడ్డారు. అంతేకాకుండా..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 40 శాతం నేరాలు పెరిగాయి.. కిడ్నాప్ కేసులు ఎక్కువయ్యాయి.. మహిళల భద్రతపై సీఎంకి సోయి లేదు.. రైతులకు రైతు బంధు లేదు.. సంక్రాంతికి ఇస్తామన్న రైతు బంధు కచ్చితంగా ఇవ్వాలి.. చిన్న స్థాయి ఉద్యోగులకు రైతు బంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అన్ని రకాల వరికి బోనస్ ఇస్తామని సన్న వడ్లకే అని మాట మార్చారు.. మొక్కజొన్న, సోయా, పత్తి, మిర్చి, పసుపు, చెరుకు, జొన్న రైతులకు మద్దతు ధర ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏమి చేయలేదు.. కొత్త ప్రభుత్వంపై ఏడాది వరకు విమర్శలు చేయొద్దని మా నాయకుడు కేసీఆర్ చెప్పారు.. అందుకే ఏడాది ఆగినం..ఏడాది అయ్యాక ప్రశ్నిస్తున్నాం.. రేషన్ కార్డుల ఊసే లేదు.. ఆనాడు మాటల కోటలు దాటి ఈ రోజు అన్ని కోతలే పెడుతున్నారు.. మెదక్ కి వచ్చిపోయిన సీఎం రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేయాలి.. మహిళలకి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి

# పోలీసుల నోటీసులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటిసులు ఇచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఈ నెల 4వ తేదీన బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20 మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గ్రాండ్‌గా పీవీ సింధు రిసెప్షన్..

## గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ హాజరు





రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ స్టార్ హోటల్‌లో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు వివాహ వేడుక గత ఆదివారంనాడు జరిగగా.. ఇవాళ (మంగళవారం) హైదరాబాద్‌లో రిసెప్షన్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నవదంపతులను ఆశీర్వదించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు వివాహ రిసెప్షన్ హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు రిసెప్షన్‌లో పాల్గొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కూడా నవ వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారంనాడు రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ హోటల్‌లో పీవీ సింధు వ్యాపారవేత్త వెంకట్ దత్త సాయిల వివాహ వేడుక ఘనంగా జరగడం తెలిసిందే. తమ బంధువులు, సన్నిహితుల సమక్షంలో వివాహం చేసుకున్నారు. పీవీ సింధును పెళ్లి చేసుకున్న వెంకట్ దత్త సాయి పోసిడెక్స్ టెక్నాలజీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. కాగా మంగళవారంనాడు తమ పెళ్లి వేడుకకు సంబంధించిన ఫొటోలను పీవీ సింధు సోషల్ మీడియాలో షేర్ చేశారు.





# దాతృత్వ గుణ ప్రదర్శనల పర్వదినం





# ‘బాక్సింగ్ డే’

## ఆస్ట్రేలియా ఐకానిక్ స్టేడియంలో ‘బాక్సింగ్ డే’ టెస్ట్ ప్రత్యేకం

**క్రిస్టియన్ పౌర సమాజం జరుపుకునే అత్యంత ప్రధాన పండుగైన “క్రిస్టమస్” వేడుకల తర్వాత 26 డిసెంబర్ నిర్వహించుకునే ‘బాక్సింగ్ దినోత్సవం లేదా బాక్సింగ్ డే’ పండుగ రోజున సద్భావనలు కలిగిన సంపన్న/సహృదయ క్రిస్టియన్లు ఉదార స్వభావంతో కార్మిక శ్రామిక వర్గాలతో పాటు నిరు పేదలకు సహితం నగదు, ఆహార పదార్థాలు, బట్టలు, పలు బహుమతులను ప్రత్యేక ‘క్రిస్మస్ బాక్సు’ల్లో అమర్చి ఉచితంగా వితరణ చేస్తారు. కాగా ఆస్ట్రేలియా ఐకానిక్ స్టేడియం మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో ఏటా బాక్సింగ్ డే టెస్ట్ పేరుతో క్రీడాసంరంభం జరుగుతుంది. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలలోకి వెళితే....**

9వ శతాబ్దపు విక్టోరియా యుగంలో ఇంగ్లాండ్లో ప్రారంభమైన “బాక్సింగ్ డే” ఆదర్శప్రాయమైన ఆచార సంప్రదాయాలను నేడు విశ్వవ్యాప్త క్రిస్టియన్ సమాజం పాటించడం సంతోషదాయకం. క్రిస్మస్ రోజు గడిచినప్పుడు, కొన్ని దేశాలలో వేడుక కొనసాగుతుంది. యునైటెడ్ కింగ్డమ్లో, అలాగే స్కాట్లాండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మరియు కెనడా వంటి అనేక ఇతర దేశాలలోబాక్సింగ్ డే అనేది బ్యాంక్ సెలవుదినం లేదా 1871లో అధికారికంగా మారిన ప్రభుత్వ సెలవుదినం. బాక్సింగ్ డే సాంప్రదాయకంగా డిసెంబర్ 26న గుర్తించబడుతుంది,

### క్రిస్మస్ బాక్సుల పంపిణీ:

సద్భావనలు, దయ, కరుణ, మానవత్వ పరిమాళాలలను వెదజల్లే దాతృత్వ వేడుకగా క్రిస్మస్ బాక్సుల కానుకలను అవసరార్థులకు పంపిణీలతో పాటు వ్యాపార వాణిజ్య వర్గాలు చేపట్టే డిస్కౌంట్ సేల్లో తమకు ఇష్టమైన వస్తువులను కొనుక్కోవడం కూడా ఆచారంగా వస్తున్నది. క్రీడా కారులు, క్రీడాభిమా నులు కలిసి వనభోజ నాలు, గుర్రపు స్వారీ, ఫూట్ బాల్, క్రికెట్, విలక్షణ దుస్తువులు ధరించి వేటకు వెళ్లడం, తక్కువ ధరలకు వస్తువుల అమ్మకాలు లాంటి పలు కార్యక్రమాలను జనసందోహాల మధ్య నిర్వహించడం కూడా ఒక విశేషంగా చెప్పుకోవాలి. 25 డిసెంబర్న నిర్వ హించుకున్న “క్రిస్మస్ పండుగ”లో మిగిలిన ఆహార పదార్థాలు, కేకులతో పాటు మరి కొన్ని తినుబండారాలను చేసుకొని తినడం, బంధుమిత్రులను కలిసి శుభాకాంక్షలు తెలుపుకోవడం 26 డిసెంబర్ రోజున ఘనంగా జరుపుకుంటారు.

### ‘సెయింట్ స్టీఫెన్’ త్యాగాలకు గుర్తుగా

పరహిత భావనలను పోషించే పేదల పక్షపాతి, మానవతామూర్తి, రుషి తుల్యులు, తొలి క్రిస్టియన్ అమరజీవి ‘సెయింట్ స్టీఫెన్’ త్యాగాలకు గుర్తుగా 26 డిసెంబర్ రోజును ‘సెయింట్ స్టీఫెన్ డే’గా కూడా భావించ డం జరుగుతున్నది. పలు దేశాలు ప్రభుత్వం సెలవు దినంగా కూడా ప్రకటిస్తున్న బాక్సింగ్ డే రోజున ఏడాది పాటు సేకరించిన చందాలను చర్చిల్లో అర్హులైన పేదలకు అందజేయడం అనే సుసాంప్రదాయం కూడా కొనసాగడం హర్షదాయకం.

### క్రికెట్ కు మాత్రమే పరిమితం కాదు

బాక్సింగ్ డే టెస్ట్ కేవలం క్రికెట్ మ్యాచ్ కు మాత్రమే పరిమితం కాలేదు. ఇది సెలవుదినం కావడంతో అన్ని కార్యక్రమాల, క్రీడల ఉత్సవాల కలయికగా మారింది. పండుగ సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి క్రీడలను ఆస్వాదించడానికి ఇది ఒక ప్రత్యేక సందర్భంగా మారింది. ఈ సంప్రదాయం క్రికెట్లో చాలా ముఖ్యమైన సంఘటనలకు సాక్షంగా నిలుస్తోంది. అనేక రికార్డులు బద్దలయ్యాయి. కొత్త రికార్డులు వచ్చి చేరాయి. మ్యాచ్ ముగింపు కూడా ఏవరూ ఊహించని విధమైన సందర్భాలను చూశాయి. దక్షిణాఫ్రికా వంటి ఇతర క్రికెట్ దేశాలు కూడా దీన్ని అనుసరించాయి. అక్కడ కూడా బాక్సింగ్ డే టెస్టు జరుగుతాయి. ఇది బాక్సింగ్ డే టెస్టు ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తుంది.

### బాక్సింగ్ డే అని ఎందుకు పిలుస్తారు?

“బాక్సింగ్ డే” అనే పదం మొదట 1833లో నమోదు చేయబడింది, కానీ పేరు యొక్క అధికారిక మూలం ఎప్పుడూ నిర్ణయించబడలేదు. చాలా సిద్ధాంతాలు ఉన్నాయి, వాటిలో ఇవి ఉన్నాయి ఈ పేరు సెలవు బహుమతులకు సూచన. బాక్సింగ్ డే సాంప్రదాయకంగా సేవకులకు సెలవు దినం మరియు వారు తమ యజమాని నుండి బహుమతి పొందిన రోజు. బాక్సింగ్ డే రోజున సేవకులు తమ కుటుంబాలకు బహుమతులు ఇవ్వడానికి ఇంటికి కూడా వెళ్ళేవారు. ఈ పేరు ఛారిటీ డ్రైవ్లకు సూచన. పేదల కోసం సాంప్రదాయకంగా డబ్బు సేకరించడానికి ఒక పెట్టె మరియు క్రిస్మస్ రోజున చర్చిలలో ఉంచబడుతుంది మరియు మరుసటి రోజు లేదా బాక్సింగ్ డే తెరవబడుతుంది. ఈ పేరు నాటికల్ సంప్రదాయాన్ని సూచి స్తుంది. నౌకాయానం



ప్రారభిం చేట ప్పుడు, ఓడలు అదృష్టం కోసం డబ్బుతో కూడిన సీలు చేసిన పెట్టెను తీసు కువెళ తా యి. ప్రయాణం విజ య వం తమైతే, ఆ పెట్టెను ఒక పూజా రికి ఇస్తారు, క్రిస్మ స్ సందర్భంగా తెరిచి, అందులోని వస్తువులను పేదలకు ఇస్తారు.

### బాక్సింగ్ డే కార్యకలాపాలు

కొంతమందికి, బాక్సింగ్ డే అనేది కుటుంబం లేదా స్నేహితులతో గడపడానికి ఒక సమయం. చాలా మంది భోజనం కోసం గుమి గూడతారు, బయట సమయం గడుపుతారు లేదా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటారు మరియు సెలవు దినాన్ని ఆనందిస్తారు. సాంప్రదాయ బాక్సింగ్ డే ఆహారంలో కాల్చిన హామ్, పీస్ పుడ్డింగ్ మరియు బ్రాందీ వెన్నతో మాంసఖండం పైస్, క్రిస్మస్ కేక్ ముక్క లేదా మరొక డెజర్ట్ ఉంటాయి.కొంతవరకు, బాక్సింగ్ డేని షాపింగ్ సెలవునంగా పరిగణిస్తారు, దుకాణాలు బాక్సింగ్ డే అమ్మకాలకు తగ్గిన ధరలను అందిస్తాయి, యునైటెడ్ స్టేట్స్లో థాంక్స్ గివింగ్ తర్వాత రోజు బ్లాక్ ఫ్రైడే మాదిరిగానే.

### క్రీడలను చూడటానికి పర్యాయపదం

బాక్సింగ్ డే ఇటీవల క్రీడలను చూడటానికి పర్యాయపదంగా మారింది. ఇంగ్లాండ్, స్కాట్లాండ్ మరియు ఉత్తర ఐర్లాండ్లోని అనేక లీగ్లు ఫుట్బాల్ మరియు రగ్బీ మ్యాచ్లను నిర్వహిస్తాయి, అయితే ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మరియు దక్షిణాఫ్రికా బాక్సింగ్ డే నాడు క్రికెట్ మ్యాచ్లకు ప్రసిద్ధి చెందాయి. బాక్సింగ్ డే నాడు సాధారణంగా జరిగే ఇతర క్రీడలలో గుర్రపు పందెం మరియు ఐస్ హాకీ ఉన్నాయి. నక్కల వేట సాంప్రదా యకంగా బాక్సింగ్ డే కార్యకలాపాలలో భాగం అయితే, 2004లో యుకేలో కుక్కలతో నక్కల వేట నిషేధించబడింది. వేటగాళ్ళు ఇప్పటికీ గుమిగూడి, వేట కొమ్ము శబ్దానికి ఎర్రటి వేట కోటుల్లో మెరుగ్గా దుస్తులు ధరి స్తారు, కానీ ఇప్పుడు కృత్రిమంగా వేయబడిన మార్గాలను అనుసరిస్తారు.

### బాక్సింగ్ డే టెస్ట్ అంటే

బాక్సింగ్ డే టెస్ట్ అనేది డిసెంబర్ 26న (క్రిస్మస్ తర్వాత ఒక రోజు) జరిగే ఎర్ర బంతి క్రికెట్ మ్యాచ్. సాంప్రదాయకంగా, ఇది విక్టోరియా రాష్ట్రంలో ఉన్న ఆస్ట్రేలియా ఐకానిక్ స్టేడియం మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో జరుగుతుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ లో భాగంగా భారత్-ఆస్ట్రేలి యాలు మెల్బోర్న్ వేదికగా నాలుగో టెస్టు ఆడనున్నాయి. ఈ సిరీస్ లో భాగంగా పెర్త్లో జరిగిన తొలి టెస్టులో భారత్ విజయం సాధించగా, ఆస్ట్రేలియా అడిలైడ్లో పుంజుకుని సిరీస్ను 1-1తో సమం చేసింది. బ్రిస్బేన్లో జరిగిన మూడో టెస్టు డ్రాగా ముగిసింది. దీంతో మెల్బోర్న్ వేది కగా జరగనున్న నాలుగో మ్యాచ్ ఇరు జట్లకు చాలా కీలకం కావడంతో ఈ మ్యాచ్ ఉత్కంఠ రేపుతోంది. అయితే, సాధారణంగా జరిగే ఈ టెస్టును బాక్సింగ్ డే టెస్టు అని ఎందుకు అంటున్నారు? బాక్సింగ్ కు క్రికెట్ కు సంబంధం ఏంటి? అసలు బాక్సింగ్ డే టే టెస్ట్ అంటే ఏమిటి? దీనికి ఆ పేరు ఎలా వచ్చింది? క్రిస్మస్ తర్వాత జరిగే ఈ మ్యాచ్ని బాక్సింగ్ డే టెస్ట్ అని ఎందుకు అంటారో ఇప్పుడు తెలుసుకుందాం. ఎదైనా ఒక టెస్టు మ్యాచ్ ను బాక్సింగ్ డే టెస్టుగా వర్గీకరించాలంటే అది డిసెంబర్ 26న ప్రారంభం కావాలి. సాధారణంగా క్రిస్మస్ తర్వాత జరిగే టెస్ట్ మ్యాచ్కి బాక్సింగ్ డే అని పేరు పెట్టారు.

### సంప్రదాయంగా మారిన బాక్సింగ్ డే టెస్ట్

క్రికెట్ ప్రపంచంలో బాక్సింగ్ డే టెస్ట్ ఒక సంప్రదాయంగా మారింది. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో, ప్రతి సంవత్సరం ప్రసిద్ధ మెల్బోర్న్ క్రికెట్ మైదానంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. దీంతో ఇతర దేశాలు కూడా ఈ రోజున టెస్టు మ్యాచ్ ను ఆడటం ప్రారంభించాయి. ఆస్ట్రేలియాలో ఈ సంప్రదాయం 1950లో ఆస్ట్రేలియా ఇంగ్లాండ్తో ఆడినప్పుడు ప్రారంభమైం ది. అప్పటి నుంచి ఇది క్రికెట్ క్యాలెండర్లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే బిగ్ ఈవెంట్లలో ఒకటిగా మారింది. ఈ మ్యాచ్ సాధారణంగా ఆస్ట్రేలియాను ఒక విదేశీ జట్టుతో తలపెడుతుంది. మొదటి రోజు వేల మంది ప్రేక్షకులను ఆకర్షిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా హాజరయ్యే క్రికెట్ మ్యాచ్లలో ఇది ఒకటిగా గుర్తింపు పొందింది. బాక్సింగ్ డే టెస్ట్ కేవలం మ్యాచ్ కాదు.. ఇది క్రికెట్, సంస్కృతి, పండుగ వేడుకల కలయిక. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు ఇది ఒక ప్రత్యేకమైన ఈవెంట్ మారింది. అందుకే డిసెంబర్ 26న జరిగే టెస్టు మ్యాచ్ లను బాక్సింగ్ డే టెస్టు అని పిలుస్తారు.



## బాక్సింగ్ డే టెస్టుల చరిత్ర ఇది

ఆస్ట్రేలియాలో 1950-51 యాషెస్ సిరీస్ సందర్భంగా తొలి బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్ జరిగింది. ఆ టెస్టు మ్యాచ్ డిసెంబర్ 22న ప్రారంభం కాగా, 25వ తేదీ సెలవు దినం. అప్పటి నుంచి బాక్సింగ్ డే టెస్టు క్రికెట్ కు, ఆస్ట్రేలియా వేసవికి పర్యాయపదంగా మారింది. అయితే ఈ రోజు (డిసెంబర్ 26-డిసెంబర్ 30) బాక్సింగ్ డే టెస్టు 1980లో జరిగింది. 1980లో, మెల్బోర్న్ క్రికెట్ క్లబ్ మరియు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రతి సంవత్సరం బాక్సింగ్ డే (డిసెంబర్ 26) నాడు ఎంసిజి లో టెస్ట్ మ్యాచ్ ప్రారంభించే హక్కులను పొందాయి. అప్పటి నుండి, ఆస్ట్రేలియా డిసెంబర్ 26న టెస్ట్ మ్యాచ్ కోసం క్రికెట్ ఆడే దేశానికి ఆతిథ్యం ఇస్తుంది. గత 43 ఏళ్లలో అత్యధిక బాక్సింగ్ డే టెస్టులు ఆస్ట్రేలియాలో ముఖ్యంగా మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరిగాయి. ఈ ఏడాది ఆరు జట్లు బాక్సింగ్ డే టెస్టు ఆడుతున్నాయి. 2024 డిసెంబర్ 26న ఆస్ట్రేలియా vs భారత్, సౌతాఫ్రికా %జం% పాకిస్థాన్, జింబాబ్వే %జం% ఆఫ్ఘనిస్తాన్ లు బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్ లను ఆడనున్నాయి.



# ధోనీ ఇంట క్రిస్మస్ సందడి

క్రిస్మస్ సందర్భంగా టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన కుటుంబ సభ్యులకు అలాగే ఫ్యాన్స్కి ఓ సర్ప్రైజ్ ఇచ్చాడు. శాంతా క్లాజ్ వేషధారణలో భార్య సాక్షి, కుమార్తె జివాతో కలిసి పండగ సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన ఫొటోలను ధోనీ సతీమణి నెట్టింట షేర్ చేయగా, అవి క్షణాల్లోనే వైరల్ అయ్యింది. ధోనీ, జివా క్రిస్మస్ సెలబ్రేషన్స్కి మ్యాచ్ అయ్యేలా రెడ్, వైట్ కాంబినేషన్లో దుస్తులు ధరించారు. వీరితో పాటు బాలీవుడ్ నటి కృతిసనన్, కబీర్ బహియా తదితరులు ఈ సెలబ్రేషన్స్లో పాల్గొన్నారు. అయితే ధోనీలోని ఈ కొత్త యాంగిల్ని చూసిన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అటు ఫ్యామిలీ, ఇటు క్రికెట్ కెరీర్ని మేనేజ్ చేయడంలో ధోనీ సూపర్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. క్రికెట్లో ధోనీ భవిష్యత్తుధోనీ క్రిస్మస్ సెలబ్రేషన్లు పక్కనపెడితే, అతడు గ్రౌండ్లోకి ఎప్పుడు అడుగు పెడతాడా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2025 మెగా వేలంలో అన్ క్యాప్డ్ ప్లేయర్గా చెన్నై సూపర్ కింగ్స్ ధోనీని అట్టిపెట్టుకున్న సంగతి తెలిసిందే. కేవలం రూ.4 కోట్లకు చెన్నై అతడిని సొంతం చేసుకుంది. ధోనీ కెప్టెన్గా చెన్నై సూపర్ కింగ్స్కి మొత్తం ఐదు టైటిల్స్ అందించాడు. చివరిగా 2023లో ఐదో టైటిల్ గెలిచాడు. 2024 ఐపీఎల్ సీజన్కి ముందు చెన్నై జట్టు కెప్టెన్సీ వదులుకున్నాడు. యంగ్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్కి అవకాశం ఇచ్చాడు. గత సీజన్లో ధోనీ కెప్టెన్గా కాకుండా సాధారణ ప్లేయర్గా బరిలో దిగాడు. ప్రస్తుతం ధోనీ 2025 ఐపీఎల్ బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నాడు.ల

**రిటైర్మెంట్ రూమర్స్ :** ఇదిలా ఉండగా, గత కొంతకాలంగా ధోనీ రిటైర్మెంట్ గురించి పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. 2023లో కప్పు గెలిచాక 2024 సీజన్ అతడి చివరిదంటూ చాలామంది అభిప్రాయపడ్డారు. దీంతో పాటు ధోనీ మోకాలికి సర్జరీ జరగడం ఈ ఊహాగానాలకు ఇంకాస్త బలం చేకూరింది. అయితే 2024 తర్వాత కూడా ధోనీ రిటైర్మెంట్పై అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇటీవల ముగిసిన మెగా వేలంలో చెన్నై సొంతం చేసుకుంది. దీంతో 2025 సీజన్ కోసం ధోనీ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.




## ఖేల్ రత్న నామినేషన్ల నుంచి

# మనుని మినహాయించలే

2024 పారిస్ ఒలింపిక్స్లో రెండు కాంస్య పతకాలతో అదరగొట్టిన భారత షూటింగ్ స్టార్ మను భాకర్ చుట్టూ ఓ వివాదం నెలకొంది. ప్రతిష్ఠాత్మక ఖేల్ రత్న అవార్డు నామినేషన్ల నుంచి ఆమెను మినహాయించారని కొన్ని నివేదికలు రావడంతో అసలు చర్చ మొదలైంది. చాలా మంది ఒలింపిక్ పతక విజేతకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ ఆరోపణలు చేశారు. అయితే జాతీయ క్రీడా అవార్డుల తుది జాబితాను ఇంకా ఖరారు చేయలేదని యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఓ వార్తా సంస్థ నివేదిక ప్రకారం, క్రీడా అవార్డుల నామినేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు ఏ ఆటగాడిని మినహాయించలేదని తెలుస్తోంది.

**నిరాశ వ్యక్తం చేసిన మను భాకర్ తండ్రి**

అంతకుముందు మను భాకర్ తండ్రి, రామ్ కిషన్ భాకర్, ఈ వ్యవహారంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వీడియోలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "ఖేల్ రత్న అవార్డు కోసం కమిటీ మను భాకర్ను పరిగణించకపోవడం చాలా షాకింగ్గా ఉంది. చాలా మంది మాజీ ఆటగాళ్ళు దీని గురించి మాట్లాడటానికి ప్రయత్నించారు. అయితే అధికారులు అవార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారిని మాత్రమే అర్హులుగా పరిగణిస్తామని చెప్పారు" అంటూ రామ్ కిషన్ అన్నారు.

**అసలు వివాదం ఏంటి?**

మను అవార్డును పట్టించుకోలేదని మీడియాలో కథనాలు రావడంతో చర్చ మొదలైంది. తర్వాత క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు మను భాకర్ అసలు నామినేషన్ దాఖలు చేయలేదని, అవార్డులకు పరిగణనలోకి తీసుకోవాలంటే తప్పకుండా దరఖాస్తు చేయాలని వివరించారు.

**పారిస్ ఒలింపిక్స్లో సంచలనం**

2024 పారిస్ ఒలింపిక్స్లో మను భాకర్ సంచలన ప్రదర్శన చేసింది. ఒలింపిక్స్లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళా షూటర్గా, ఒకే ఎడిషన్లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఆమె ఉమెన్స్ ఇండివిడ్యువల్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్లో కాంస్యం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ టీమ్ ఈవెంట్లో సరబ్జోత్ సింగ్తో కలిసి మరో కాంస్యం సాధించింది.

# చెన్నై వద్దంది..

# ఢిల్లీ రమ్మంది



భారత దేశవాళీ క్రికెట్లో ఓ యువ బ్యాట్స్మెన్ పెద్ద ఘనత సాధించాడు. ఈ ఆటగాడు కేవలం 4 రోజుల్లోనే రెండోసారి డబుల్ సెంచరీ సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ ఆటగాడు మరెవరో కాదు సమీర్ రిజ్వీ.. సమీర్ రిజ్వీ ప్రస్తుతం అండర్-23 స్టేట్ ఎ ట్రోఫీలో ఆడుతున్నాడు. ఈ టోర్నీలో అతడు అద్భుతంగా రాణిస్తున్నాడు. ఈసారి విదర్భ జట్టుపై డబుల్ సెంచరీ సాధించాడు. గతంలో త్రిపురపై సమీర్ రిజ్వీ ఈ ఘనత సాధించాడు. ఆ మ్యాచ్లో టోర్నీలో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీని కూడా నమోదు చేశాడు. ఉత్తరప్రదేశ్, విదర్భ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్లో అత్యధిక స్కోర్లు నమోదయ్యాయి. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన విదర్భ జట్టు 406 పరుగులు చేసింది. అయితే సమీర్ రిజ్వీ బ్యాటింగ్ ముందు ఈ లక్ష్యం చిన్నదేనని తేలింది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సమీర్ రిజ్వీ 105 బంతుల్లో 202 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్లో 10 ఫోర్లు, 18 సిక్సర్లు బాదాడు. సమీర్ రిజ్వీ 192.38 స్ట్రైక్ రేట్తో ఈ పరుగులు చేశాడు. సమీర్ ఇన్నింగ్స్ కారణంగా తన జట్టు కేవలం 41.2 ఓవర్లలో 407 పరుగుల లక్ష్యాన్ని సాధించింది. అంతకుముందు సమీర్ రిజ్వీ కూడా డిసెంబర్ 21న త్రిపురపై డబుల్ సెంచరీ సాధించాడు. 21 ఏళ్ల సమీర్ రిజ్వీ త్రిపురతో జరిగిన మ్యాచ్లో 97 బంతుల్లో 201 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ సమయంలో సమీర్ రిజ్వీ 13 ఫోర్లు, 20 సిక్సర్లు బాదాడు. దీంతో పాటు ఈ టోర్నీలో ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ సాధించిన ఘనత కూడా సాధించాడు. సమీర్ రిజ్వీ కూడా ఒక మ్యాచ్లో 153 పరుగులు, మరో మ్యాచ్లో 137 నాటౌట్తో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ప్రస్తుతం అండర్-23 స్టేట్ ఎ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా సమీర్ రిజ్వీ ముందున్నాడు. సమీర్ రిజ్వీ గత ఏడాది మాత్రమే %ఖూా%లో అరంగేట్రం చేసాడు. గత సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ అతడిని రూ.8.4 కోట్లకు కొనుగోలు చేసినా పెద్దగా రాణించలేకపోయాడు. ఈ సారి ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడబోతున్నాడు. కానీ ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని కేవలం రూ.95 లక్షలకే కొనుగోలు చేసింది.

# కేఎల్ రాహుల్ @ 'పదేళ్లు'..



జట్టుకు భారం అనే స్టేజీ నుంచి.. జట్టుకు వరం అనే స్థాయికి ఒక ఆటగాడు ఎదిగాడు అంటే.. ఆ ప్రయాణం ఏమంత ఈజీగా సాగి ఉండదు అని చెప్పొచ్చు. ఇలాంటి జర్నీకి నిలువెత్తు నిదర్శనం కేఎల్ రాహుల్. ఈ సీనియర్ బ్యాటర్ అంతర్జాతీయ టెస్టుల్లోకి అడుగు పెట్టి 'బాక్సింగ్ డే' టెస్టుతో (డిసెంబర్ 26న) పదేళ్లు పూర్తి కానుంది. ఆరు నెలల క్రితం వరకు కేఎల్కు జట్టులో చోటు దక్కడమే కష్టంగా ఉండేది. ఇప్పుడు అతడు లేనిదే జట్టు ఎంపిక అసాధ్యమనే స్థాయికి ఎదిగాడు. అతడి 'పదేళ్ల' ప్రయాణం వెనుక సాధకబాధకాలు ఏంటో చూద్దాం!

మెల్బోర్న్ వేదికగా 2014లో కేఎల్ రాహుల్ (క్యాప్ నంబర్ 284) అంతర్జాతీయ టెస్టు క్రికెట్లోకి అడుగు పెట్టాడు. బాక్సింగ్ డే టెస్టులో అతడు సింగిల్ డిజిట్కే పరిమితమయ్యాడు. విదేశాల్లో డెబ్యూ కావడమే అరుదుగా జరిగే సంఘటన. ఇక తొలి మ్యాచ్లో ఘోర ప్రదర్శనతో ఇంకెంత కాలం కొనసాగుతాడులే అంతా భావించారు. కానీ, పట్టువదలని ఆ భారత క్రికెటర్ కేఎల్ రాహుల్ మూడు ఫార్మాట్లలోనూ బలంగా పుంజుకొన్నాడు. కెప్టెన్సీ రేసులోనూ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్లతో పోటీపడే స్థాయికి ఎదిగాడు. ఒకదశలో విరాట్ టీ20 సారథ్యం వదిలేసిన తర్వాత కేఎల్కు ఆ బాధ్యతలు అప్పగిస్తారని ఊహించారు. అందుకు తగ్గట్టుగానే కొన్ని మ్యాచ్లకు (2022లో) నాయకత్వం ఇచ్చారు. కానీ, దానిని నిలబెట్టుకోవడంలో కేఎల్ విఫలమయ్యాడు. కెప్టెన్గా సక్సెస్ అయినప్పటికీ.. బ్యాటర్గా తేలిపోవడంతో తప్పించాల్సిన పరిస్థితి ఎదురైంది. మూడు ఫార్మాట్లలో కలిపి 16 మ్యాచులకు నాయకత్వం వహించగా.. 11 మ్యాచుల్లో జట్టును గెలిపించాడు. ఐదింట్లో టీమ్ ఓటమిపాలైంది.

**ఆ రెండేళ్లు ఇబ్బందులే..** ఇప్పటి వరకు 56 టెస్టులు ఆడిన కేఎల్ రాహుల్ 3,216 పరుగులు చేశాడు. ఇందులో ఎనిమిది సెంచరీలు ఉన్నాయి. అతడి సగటు 34.58. అయితే, గత రెండేళ్ల కాలంలో (2022/2023) కేఎల్ రాహుల్ ఆటతీరు దారుణంగా పడిపోయింది. ఈ సమయంలో 7 టెస్టులు మాత్రమే ఆడిన అతడు 280 పరుగులు చేశాడు. ఇందులో ఒకే ఒక్క సెంచరీ ఉంది. ఈ ఏడాది తొలి అర్ధ భాగంలోనూ కేఎల్కు అవకాశం దక్కలేదు. సగటు కూడా బాగా పడిపోయింది. టెస్టులతో పోలిస్తే వన్డేల్లో కాస్త ఫర్వాలేదు. కానీ, పరిమిత ఓవర్ల క్రికెట్లో పరుగులు చేసేందుకూ ఎక్కువ బంతులు తీసుకుంటున్నాడనే అపవాదును మోయాల్సి వచ్చింది.

**గంభీర్ రాకతో..**

గత రెండేళ్ల ప్రదర్శన చూశాక.. కేఎల్ రాహుల్ మళ్లీ జాతీయ జట్టులోకి రావడం చాలా కష్టమనే అభిప్రాయం అభిమానుల్లో ఏర్పడింది. ఎప్పుడైతే గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్గా వచ్చాడో.. కేఎల్పై నమ్మకం ఉంచాడు. వీరిద్దరూ ఐపీఎల్లో లఖ్నవూ సూపర్ జెయింట్స్కు కలిసి పనిచేశారు. ఎన్ని విమర్శలు వచ్చినా.. ఆసీస్ పర్యటన కోసం కేఎల్ను ఎంపిక చేశాడు. మరోవైపు రాహుల్ కూడా పట్టుదలతో ఆడటం ప్రారంభించాడు. ఏ నోళ్లు తనపై విమర్శలు గుప్పించాయో వాటికి తాళం వేస్తూ అదరగొట్టాడు. కీలకమైన ఆస్ట్రేలియా పర్యటనలో ఓ వైపు భారత బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే.. ఆసీస్ బౌలర్లు తననేమీ చేయలేరన్నట్లుగా కేఎల్ వారికి అడ్డుగా నిలిచాడు. తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్లో కేఎల్ ఆడిన తీరు ఇతర బ్యాటర్లకు గుణపాఠం. ఇక రెండు, మూడు టెస్టుల్లోనూ అతడి ఆట హైలైట్. విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్ ఒక మ్యాచ్లో సెంచరీలు చేశారు. కానీ, నిలకడ ఆటతీరు ప్రదర్శించలేదు. కానీ, కేఎల్ రాహుల్ అలా కాదు. మూడు హాఫ్ సెంచరీలు సాధించాడు. భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ (235 రన్స్)గా కొనసాగుతున్నాడు. ఓపెనర్గా వస్తూనే 47 సగటుతో పరుగులు రాబడుతున్నాడు. స్టార్క్, కమిన్స్, హేజిల్వుడ్, బోలాండ్ వంటి పేస్ బౌలర్లను ఎదుర్కోవడం సాధారణ విషయం కాదు. టాప్ ఆర్డర్ కుప్పకూలుతున్నప్పటికీ తాను మాత్రం తలొగ్గే ప్రసక్తే లేదని నిలిచాడు.

**ముమ్మందూ ఇలాగే కొనసాగితే..**

ఇప్పుడు సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ క్రికెట్కు వీడ్కోలు పలికే సమయం ఆసన్నమైంది. మహా అయితే వచ్చే ఏడాది వరకూ టెస్టులు ఆడతారు. రోహిత్ తర్వాత టెస్టు, వన్డే సారథ్య బాధ్యతలను దక్కించుకొనే అవకాశాలు కేఎల్కు మెండుగా ఉన్నాయి. ఇప్పుడీ ప్రదర్శనతో మార్గం ఇంకా సుగమమం కానుంది. జస్ప్రీత్ బుమ్రా, రిషభ్ పంత్, గిల్ రేసులో ఉన్నా.. వీరందరి కంటే సీనియర్గా కేఎల్ ముందుంటాడు. కానీ, ఆ అవకాశం రావాలంటే నిలకడైన ఆటతీరు ముఖ్యం. ఇప్పుడు ఆడుతున్నతీరులోనే ముమ్మందూ సాగితే కెప్టెన్ కావడం పెద్ద కష్టమేం కాదనేది క్రికెట్ వర్గాల విశ్లేషణ.

**కలిసొచ్చే బాక్సింగ్ డే...** అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ను బాక్సింగ్ డేన కేఎల్ ప్రారంభించాడు. తొలి మ్యాచ్లో విఫలమైనప్పటికీ.. ఆ తర్వాత అతడు ఆడిన రెండు బాక్సింగ్ డే టెస్టుల్లోనూ వరుసగా సెంచరీలు చేశాడు. కాకపోతే, అవి రెండూ సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికాతో ఆడాడు. ఇప్పుడు మరోసారి తన డెబ్యూ వేదికైన మెల్బోర్న్లోనే ఆసీస్తో బాక్సింగ్ డే టెస్టు ఆడనున్నాడు. ఇప్పుడు మరోసారి శతకం చేస్తే 'బాక్సింగ్ డే' టెస్టుల్లో హ్యాట్రిక్ చేసిన బ్యాటర్గా అవతరిస్తాడు

## టెస్ట్ ర్యాంకింగ్ లో బుమ్రా అదుర్స్!

### దెబ్బకు అశ్విన్ రికార్డును సమం!

బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో అదరగొడుతున్న టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరోసారి ఐసీసీ ర్యాంకింగ్స్లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న ఈయన, గబ్బా టెస్టులో తొమ్మిది వికెట్లు పడగొట్టి తన స్థానాన్ని ఈ సారి మరింత సుస్థిరం చేసుకున్నాడు. ఈ వారం విడుదల చేసిన ఐసీసీ ర్యాంకింగ్స్లో 904 రేటింగ్ పాయింట్లతో బుమ్రా టాప్లో కొనసాగుతున్నాడు. అంతేకాకుండా టెస్టుల్లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన టీమ్ఇండియా బౌలర్గా అశ్విన్ రికార్డును ఇప్పుడు బుమ్రా సమం చేశాడు. అయితే ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించిన రవిచంద్రన్ అశ్విన్ 2016 డిసెంబరులో ఈ ఘనత సాధించాడు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్లో రవీంద్ర జడేజా నాలుగు స్థానాలకు దిగజారి 10వ ర్యాంక్కు పడిపోయాడు.

ఇక బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే ఇంగ్లాండ్ బ్యాటర్లు 895 పాయింట్లతో జో రూట్ టాప్లో ఉండగా, 876 పాయింట్లతో హ్యారీ బ్రూక్ రెండు స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అయితే 867 రేటింగ్ పాయింట్స్లో కేన్ విలియమ్సన్ మూడో స్థానంలో ఉండగా, భారత్పై వరుస శతకాలతో విరుచుకుపడుతున్న ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ 825 పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి నాలుగో ర్యాంకుకు చేరుకున్నాడు.

మరోవైపు 805 పాయింట్లతో యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఒక స్థానం కిందకు దిగి ఐదో ర్యాంక్కు చేరగా, స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ 708 పాయింట్లతో రెండు స్థానాలు దిగజారి 11వ ర్యాంక్కు పరిమితమయ్యాడు. అయితే మరో యంగ్ క్రికెటర్ శుభ్మన్ గిల్ మాత్రం 652 పాయింట్లతో నాలుగు స్థానాలు పడిపోయి 20వ ర్యాంక్ను చేజిక్కించుకున్నాడు. ఇక రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ మాత్రం కేవలం ఒక స్థానం దిగజారి 21వ ర్యాంక్ను కైవసం చేసుకున్నాడు. ఇక టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఐదు స్థానాలకు దిగజారి 35వ స్థానానికి పరిమితమయ్యాడు. ఇక ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్లో భాగంగా ఇప్పటివరకు మూడు టెస్టులు జరగ్గా, గురువారం నుంచి మెల్బోర్న్ వేదికగా నాలుగో (బాక్సింగ్ డే) టెస్టు ప్రారంభం కానుంది.




## బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్

# టీమిండియా జట్టు ఇదే




భారత్, ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. న్యూజిలాండ్ను క్లీన్స్వీప్ చేయడంతో భారత్కు ఫైనల్కు వెళ్లడం కష్టంగా మారింది. కాబట్టి భారత్ ఫైనల్స్కు అర్హత సాధించాలంటే నాలుగు, ఐదో టెస్టుల్లో విజయం సాధించాలి. నాలుగో టెస్టు డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానుంది. మెల్బోర్న్ పిచ్ను అంచనా వేస్తూ ఆస్ట్రేలియా ఇప్పటికే ప్లేయింగ్ 11ని ప్రకటించింది. ఇదిలా ఉంటే నాలుగో టెస్టుకు టీమిండియాలో మార్పు ఖాయంగా కనిపిస్తోంది. జస్ప్రీత్ బుమ్రా తప్ప, తొలి మూడు టెస్టుల్లో బౌలర్లు ఎవరూ ప్రభావం చూపలేకపోయారు. కాబట్టి రోహిత్ శర్మ అదనపు స్పిన్ ఆల్ రౌండర్కు మెల్బోర్న్ టెస్టులో అవకాశం ఇచ్చే అవకాశం ఉంది. నాలుగో టెస్టులో వాషింగ్టన్ సుందర్కు చోటు దక్కే అవకాశం ఉంది. టీమ్ ఇండియా ప్లేయింగ్ 11లో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆల్ రౌండర్లుగా కనిపిస్తారు. జస్ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్ కూడా ఫాస్ట్ బౌలర్లుగా బరిలోకి దిగనున్నారు.

ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని మూడో టెస్టుకు తప్పించే అవకాశం ఉంది. ఎందుకంటే యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ చక్కటి ప్రదర్శన కనబరించారు. మరోవైపు శుభమన్ గిల్ స్థానం కూడా చిక్కుల్లో పడింది. ఎందుకంటే నాలుగో టెస్టు మ్యాచ్లో రోహిత్ శర్మ ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. కాబట్టి శుభ్మన్ గిల్ను మినహాయిస్తే, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ ఇద్దరూ అవకాశం పొందవచ్చు.

భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్ 11: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్మన్ గిల్/నితీష్ కుమార్ రెడ్డి, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్.

ఆస్ట్రేలియా ప్లేయింగ్ ఎలెవన్: ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్స్టాన్స్, మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, స్కాట్ బోలాండ్




## "డ్రింకర్ సాయి" కి రెబెల్ స్టార్ విషెస్ సంతోషాన్నిచ్చింది - హీరో ధర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "డ్రింకర్ సాయి" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో ధర్మ మాట్లాడుతూ – "డ్రింకర్ సాయి" సినిమాను మా ప్రొడ్యూసర్స్ ఎంతో ప్యాషనేట్ గా నిర్మించారు. ఈ సినిమా ప్రొడక్షన్ లో సక్సెస్ రేట్ చాలా తక్కువని తెలిసినా కథను నమ్మి వారు కాంప్రమైజ్ కాకుండా ప్రొడ్యూస్ చేశారు. ఈ సినిమాకు పనిచేసిన టీమ్ అంతా డబ్బు కోసం కాకుండా సినిమాను ఇష్టపడి వర్క్ చేశారు. నేను హీరో అవుదామనే ఇండస్ట్రీకి వచ్చాను. హీరోగానే బతుకుతాను, హీరోగానే చచ్చిపోతా. హీరో అయ్యే ప్రయత్నం చేస్తూనే ఉంటా. ఎందుకంటే ఇది నా డ్రీమ్. చిన్న సినిమాల ట్రైలర్, టీజర్ బాగుంటేనే మీరు థియేటర్స్ కు వస్తారని తెలుసు. మేము ఎంత అడిగినా రారు. "డ్రింకర్ సాయి" సినిమా ట్రైలర్, టీజర్ మీకు నచ్చితే తప్పకుండా ఈ నెల 27న థియేటర్స్ కు రండి. మీకు సినిమా నచ్చితే పది మందికి చెప్పండి అన్నారు.

# సూర్య సినిమా

## 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' స్పెషల్ మాస్ సాంగ్

పాపులర్ యాంకర్- టర్న్- హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'తో అలరించబోతున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఫస్ట్‌సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. క్రిస్మస్ సందర్భంగా, మేకర్స్ ప్రదీప్ మాచిరాజు, చంద్రిక రవి నటించిన సెకండ్ సింగిల్ టచ్‌లో ఉండు సాంగ్ విడుదల చేసారు. లీడ్ పెయిర్ సందడి చేసిన రొమాంటిక్ నెంబర్ లే లే తర్వాత, రెండవ పాట టచ్‌లో ఉండు మాస్ అప్పీల్‌కు పర్ఫెక్ట్ లైవ్లీ, హై-ఎనర్జీ బీట్‌ను అందించింది. చంద్రిక రవి లైవ్లీ, కలర్‌ఫుల్ సెట్టింగ్‌లో ప్రదీప్ మాచిరాజుతో కలిసి డ్యాన్స్ చేస్తూ గ్లామర్‌ను యాడ్ చేసింది.



## ఎమోషనల్ థ్రిల్లర్ "డార్క్ నైట్"

పూర్ణ ప్రధాన పాత్రలో పి 19 ట్రాన్సమీడియా స్టూడియోస్ పతాకంపై పట్లోళ్ల వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం "డార్క్ నైట్". ప్రస్తుతం నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని డబ్బింగ్ జరుపుకొంటోంది. ఈ చిత్రాన్ని జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ ఆమె సరసన త్రిగుణ్, నటించగా విధార్థ్, సుభాశ్రీ రాయగురు, మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ : "తెలుగులో ఎమోషనల్ థ్రిల్లర్ గా వచ్చిన 'అవును 1,' అండ్ 'అవును 2' చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది, ఆ చిత్రాల తోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ చిత్రాలకు అతీతంగా డార్క్ నైట్ లో ఆమె నటన హైలెట్ గా నిలుస్తుంది. మళ్ళీ ఇన్నాలకు ప్రస్తుతం వస్తున్న చిత్రాలకు అనుగుణంగా ఎమోషనల్ గా సాగే థ్రిల్లర్ కథతో "డార్క్ నైట్" చిత్రం నిర్మించబడింది. తమిళ్ రచయిత, దర్శకుడు జి.ఆర్.ఆదిత్యా ఈ చిత్రాన్ని ఆద్యంతం అధ్భుతంగా అతీంద్రియ అంశాలతో కూడిన ఊహించని ట్విస్ట్ లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే విదంగా ఈ చిత్రాన్ని మలిచాడు. నాలుగు ప్రధాన పాత్రల మధ్య సంక్లిష్టంగా అల్లిన భావోద్వేగాలతో ఉత్కంఠభరితమైన కథనాన్ని అందించారు అన్నారు.



## 'లైలా' స్టైలిష్ ఫస్ట్ లుక్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ తన అప్ కమింగ్ 'లైలా'లో అందరినీ ఆశ్చర్య పరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్‌లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని షైన్ స్క్రీన్స్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. లైలా ఐ లుక్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. క్రిస్మస్ సందర్భంగా, మేకర్స్ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, ఇందులో విశ్వక్సేన్ అద్భుతమైన స్టైలిష్, రిచ్ అవతార్‌లో కనిపించారు. మోడరన్ అవుట్ ఫిట్ లో స్పోర్టింగ్ షేడ్స్, గోల్డ్ యాక్ససరీస్ ధరించి కూల్ అండ్ కాన్ఫిడెంట్‌గా కనిపించారు. అతని పాత్రను, సోను మోడల్‌గా ప్రజెంట్ చేస్తూ, అతను మెడపై పచ్చబొట్టు, చేతులపై "సోను లవర్", సోను కిల్లర్" అని రాసి ఉన్న టాటూలతో కనిపించాడు.




## 'ఓ భామ అయ్యో రామా' చిత్ర గ్లిమ్స్

సాధారణంగా లవ్ రొమాంటిక్ కామెడీ సినిమాలను అందరం ఇష్టపడుతుంటాము. ఇప్పుడు అదే తరహాలో సుహాస్ హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఓ భామ అయ్యో రామ. అందరిని నవ్వించే వినోదమైన యువకుడి చుట్టూ తిరిగే ఓ కథగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ గోదాల దర్శకత్వంలో సుహాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మనోజ్ తనకు జంటగా నటిస్తున్నారు. ఇక ఈ చిత్ర గ్లింప్స్ వీడియో విషయానికి వస్తే ఈ చిత్రంలోని హీరో హీరోయిన్ ఒక కారులో ఒకరిని ఒకరు టీస్ చేసుకుంటూ సరదాగా ఉన్న సమయంలో కార్ బ్రేకులు పనిచేయక ఆ పరిస్థితి మారిపోయి మరో దిశగా పరిస్థితులు వెళ్తుంటాయి. వి ఆర్ట్స్ బ్యానర్ పై హరీష్ నల్ల నిర్మాతగా గొప్ప నిర్మాణ విలువలతో రానున్న ఈ చిత్రానికి నువ్వు నేను చిత్ర నటి అయిన అనిత హస్సనందిని చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. చిత్రంలో కామెడీ పండించడానికి ప్రభాస్ శ్రీను, ఆలీ నటిస్తుండగా ఇటీవల యానిమల్ సినిమాలో కనిపించను నటుడు బబ్లు పృథ్వీరాజ్ ఈ చిత్రంలో మంచి పాత్ర పోషిస్తున్నారు.



## యాక్షన్ ప్యాక్డ్ సూర్య 'రెట్రో'

వెర్సటైల్ స్టార్ సూర్య హైలీ యాంటిసిపేటెడ్ చసూర్య44, కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు, ఈ సినిమాకి 'రెట్రో' అనే టైటిల్‌ను చేస్తూ క్రిస్మస్ సందర్భంగా రిలీజ్ చేసిన ఎక్సయిటింగ్ టీజర్ ద్వారా టైటిల్ ని రివిల్ చేశారు. సూర్య, సుబ్బరాజ్‌ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న ఈ చిత్రాన్ని సూర్య తన 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై స్వయంగా నిర్మిస్తున్నారు. టైటిల్ టీజర్ రెట్రో వరల్డ్ కి గ్లింప్స్ ని ప్రజెంట్ చేస్తోంది, ఇది ఇంటెన్స్ యాక్షన్, రొమాన్స్ , ఎమోషనల్ డెప్త్‌ను బ్లెండ్ చేసిన గ్యాంగ్‌స్టర్ డ్రామా. టీజర్ సూర్య పాత్రపై కేంద్రీకృతమై ఉంది, పూజా హెగ్డే పాత్రపై అతని ప్రేమ, హింసాత్మక ప్రపంచం నుండి బయటికి వెళ్ళడానికి అతని సంఘర్షణని ప్రజెంట్ చేస్తోంది. కాశీ ఘాట్‌లపై కూర్చున్న సూర్య, పూజల మధ్య పీస్ ఫుల్ మూమెంట్ లో టీజర్ ప్రారంభమైంది. ఒక పవర్ ఫుల్ సన్నివేశంలో, సూర్య తన హింసాత్మక గతాన్ని విడిచిపెడతానని హామీ ఇస్తాడు, రౌడీయిజం ప్రపంచంలో భాగం కానని ప్రతిజ్ఞ చేస్తాడు. పూజ హెగ్డే కి ప్రపోజ్ చేసినప్పుడు ఈ సున్నితమైన క్షణం రొమాంటిక్ మలుపు తీసుకుంటుంది, ఆమె ఆనందంగా అంగీకరిస్తుంది.



## తెలుగులో ఉన్ని ముకుందన్ 'మార్కో'

ట్యాలెంటెడ్ హీరో ఉన్ని ముకుందన్ లీడ్ రోల్ లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'మార్కో'. హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ హై బడ్జెట్ యాక్షన్ మూవీని క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. ఇప్పటికే కేరళలో విడుదలై సంచలన విజయం సాధించిన ఈ చిత్రాన్ని ఎన్వీఆర్ సినిమా తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేస్తోంది. జనవరి 1, 2025 ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులు ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో రక్తపు మరకలతో సీరియస్ గా చూస్తున్న ఉన్ని ముకుందన్ లుక్ టెర్రిఫిక్ గా వుంది. ఈ వైలెంట్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్ కీలక పాత్రలు పోషించారు, కేజీఎఫ్, సలార్ ఫేం రవి బస్రూర్ మ్యూజిక్ అందించారు.





## 2024 విడాకుల నామ సంవత్సరం ఇది విడిపోదాంరా అంటున్న సెలబ్రిటీలు

**ప్రేమలు, పెళ్లిళ్లు, విడాకులు.. ప్రస్తుతం ఇవి సాధారణం అయ్యాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న వాళ్లు కూడా కొన్నాళ్లకు విడిపోతున్న పరిస్థితి. అందులోనూ సెలబ్రిటీల విడాకుల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ రోజు ఏ సెలబ్రిటీ విడాకులు గురించి ప్రకటిస్తారో తెలియని పరిస్థితి. 2024 కొందరి జీవితాల్లో మరపురాని తీపి జ్ఞాపకాలను మిగిలిస్తే, మరికొందరికి చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. ఓవైపు అనేకమంది సెలబ్రిటీలు బ్యాచిలర్ లైఫ్ కు గుడ్ బై చెప్పి వివాహ బంధంలోకి అడుగుపెడితే.. మరోవైపు వివిధ కారణాలతో పలువురు సినీ ప్రముఖులు వైవాహిక బంధానికి స్వస్తి పలికి అందరికీ షాక్ ఇచ్చారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న జంటలు కూడా ఊహించని విధంగా డివోర్స్ తీసుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ ఏడాదిలో విడాకులు తీసుకున్న సెలబ్రిటీ జంటలు ఇలా ఉన్నారు.**

### ఏఆర్ రెహమాన్ - సైరా భాను:



ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్, సైరా భాను దంపతులు విడిపోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. 1995లో పెళ్ళి చేసుకున్న ఈ జంట.. ఇటీవలే తమ 29ఏళ్ల బంధానికి ముగింపు పలికారు. అదే సమయంలో రెహమాన్ లేడీ అసిస్టంట్ మోహిని దే కూడా తన భర్త మార్క్ నుంచి విడిపోతున్నట్టు ప్రకటించడంతో అనేక పుకార్లు ప్రచారంలోకి వచ్చాయి. రెహ్మాన్, మోహిని మధ్య ఏదో సంబంధం ఉందనే విధంగా రూమర్స్ వైరల్ అయ్యాయి. వీటిపై లాయర్ స్పందిస్తూ ఆ వార్తలను ఖండించారు.

### ధనుష్ - ఐశ్వర్య రజనీకాంత్:



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, ఐశ్వర్య రజనీకాంత్ ఈ ఏడాది అధికారి కంగా విడిపోయారు. 18 ఏళ్ల పాటు భార్యా భర్తలుగా కలిసున్న ఈ జంట.. 2022లో విడిపోతున్నట్లు ప్రకటించారు. ఇరువురు మళ్ళీ కలిసి జీవించాలనే ఉద్దేశ్యం లేకపోవడంతో, 2024 నవంబర్ 27న కోర్టు ద్వారా చట్ట బద్ధంగా విడాకులు మంజూరు చేయబడ్డాయి. ధనుష్ - ఐశ్వర్య 2004 నవంబర్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. 2004లో వీరిద్దరూ పెళ్లి చేసు కోగా . 18 ఏళ్ల పాటు వైవాహిక బంధంలో కలిసి ఉన్న వీరు ఈ ఏడాది విడాకులు తీసుకుని విడిపోయారు. వీరికి యాత్ర, లింగ అనే ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు.

### జయం రవి - ఆర్తి:



ఈఏడాదిలో తమిళ చిత్రపరిశ్రమకు చెందిన వాళ్లలోనే ఎక్కువ మంది సెలబ్రిటీలు డైవర్స్ తీసుకున్నారు. వారిలో నటుడు జయం రవి మరొకరు .జయం రవి తన భార్య ఆర్తి నుంచి విడాకులు ప్రకటించడం అందర్నీ షాక్‌కి గురి చేసింది. 15 ఏళ్లపాటు వైవాహిక బంధంలో కలిసున్న తర్వాత వీరిద్దరూ విడిపోవాలని నిర్ణయించుకున్నారు. 2024 సెప్టెంబరులో తమ 15 ఏళ్ల వైవాహిక జీవితానికి ముగింపు పలుకుతున్నట్టు ప్రకటించాడు జయం రవి. అయితే ఈ విషయం పై ఆర్తీ స్పందిస్తూ.. విడిపోతున్నట్టు తనకు కూడా తెలియదు అని.. ఎలాంటి సమాచారం లేకుండా రవి విడాకులు తీసుకుంటున్నట్టు అనౌన్స్ చేశారని ఆమె ఆరోపించారుఈ విషయంలో ఎవరి వాదన వాళ్ళు వినిపిస్తూ వచ్చారు. రవి - ఆర్తి 2009లో వివాహం చేసుకోగా.. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో హీరో జయం రవి తన భార్య ఆర్తీతో విడిపోతున్నట్టు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.

### జీవి ప్రకాష్ కుమార్ - సైంధవి:



ప్రముఖ సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ కుమార్, తన సతీమణి సింగర్ సైంధవితో విడిపోతున్నట్లుగా ప్రకటించడం ఈ ఏడాది అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే జీవీ, సైంధవి చిన్నప్పటి నుంచే మంచి స్నేహితులు. హైస్కూల్ లో ఉన్నప్పుడు లవ్ చేసుకున్నారు. 2013లో వివాహ బంధంలో అడుగుపెట్టగా.. వారి దాంపత్యానికి గుర్తుగా 2020లో వారికి ఓ పాప జన్మించింది. అయితే ఏమైందో ఏమో తమ 12 ఏళ్ల వైవాహిక జీవితానికి స్వస్తి పలుకుతూ విడాకులు తీసుకుంటున్నట్లు 2024 మే నెలలో ప్రకటించారు.

### ఊర్మిళ మటోండ్కర్ - మోహ్సిన్ అక్తర్:



ప్రముఖ బాలీవుడ్ నటి ఊర్మిళ తన భర్త మోసిన్ అక్తర్ మీర్ తో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకుంది. 2016లో పెళ్లి చేసుకున్న ఈ జంట.. 8 ఏళ్లుతిరక్కుండానే విడిపోవాలనే కఠిన నిర్ణయం తీసుకోవడం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. 2024 సెప్టెంబర్ లో ఈ జంట డివోర్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

### ఇషా డియోల్ - భరత్ తఖ్తానీ:

దిగ్గజ నటుడు ధర్మేంద్ర - హేమ మాలిని కుమార్తె, బాలీవుడ్ హీరోయిన్ ఇషా డియోల్ తన భర్త భరత్ తక్తాని నుంచి విడాకులు తీసుకుంది. ఇషా - భరత్ 2012 జూన్ 19న వివాహం చేసుకున్నారు. మరికొన్ని నెలల్లో 12వ వార్షికోత్సవం జరుపుకుంటారని అనుకుంటగా.. వీరి డైవర్స్ గురించి ఎన్నో రూమర్స్ ప్రచారంలోకి వచ్చాయి. వాటిని నిజం చేస్తూ ఈ జంట 2024 జనవరి ప్రారంభంలో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. వీరికి రాధ్య, మిరయా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

### యువ రాజ్‌కుమార్ - శ్రీదేవి బైరప్ప:

కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ మనవడు, హీరో యువ రాజ్‌కుమార్ ఈ ఏడాది తన భార్య నుంచి విడాకులు కావాలంటూ కోర్టు మెట్లు ఎక్కారు. యువ రాజ్‌కుమార్ 2019లో శ్రీదేవి బైరప్పను వివాహం చేసుకున్నాడు. అయితే 2024 జూన్‌లో తన భార్య టార్చర్ పెడుతోందని విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నాడు. 'కాంతార' హీరోయిన్ సప్తమి గౌడతో యువ రాజ్‌కుమార్ కు ఎఫైర్ నడుస్తోందని, అందుకే అతడు తనకు విడాకులు ఇచ్చాడని శ్రీదేవి ఆరోపించింది. దీనిపై తీవ్రంగా స్పందించిన సప్తమి.. శ్రీదేవిపై రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేసింది.

### భామ - అరుణ్ జగదీష్:



మలయాళ నటి భామ (రేఖిత ఆర్.కురుప్) కూడా ఈ ఇయర్ లోనే డివోర్స్ తీసుకుంది. భామ తన చిన్ననాటి స్నేహితుడు అరుణ్ జగదీష్ ని 2020లో ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి ఒక పాప కూడా ఉంది. అయితే 2024 ప్రారంభంలో వీరిద్దరూ విడిపోయారు. భామ తెలుగులో 'మంచివాడు' అనే సినిమాలో తనీష్ సరసన హీరోయిన్ గా నటించింది.

### మలైకా -అర్బాజ్ ఖాన్



2024లో బాలీవుడ్ లవ్ బర్డ్స్ మలైకా అరోరా, అర్జున్ కపూర్ జంట బ్రేకప్ చెప్పుకున్నారు. మలైకా తన భర్త అర్బాజ్ ఖాన్‌తో విడిపోయిన తర్వాత 2018 నుంచి అర్జున్‌తో డేటింగ్ చేస్తోంది. అయితే చివరకు వీరిద్దరూ విడిపోవాలని నిర్ణయించుకున్నారు. కన్నడ ఇండస్ట్రీలో 'బిగ్ బాస్' ఫేమ్ చందన్ శెట్టి, నివేదిత గౌడ కూడా విడాకులు తీసుకున్నట్లు ప్రకటించారు.

### ఈషా డియోల్ - భరత్ తఖ్తానీ

బాలీవుడ్ నటి, ఒకప్పటి డ్రీమ్ గర్ల్ హేమమాలిని, ధర్మేంద్రల కుమార్తె ఈషా డియోల్ తన భర్త భరత్ తఖ్తానీ నుంచి విడాకులు తీసుకుంది. 2012న జూన్ 29న ఇస్కాన్ దేవాలయంలో పెళ్లి చేసుకున్న వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఏడాది వీరిద్దరు డివోర్స్ తీసుకున్నట్లు ప్రకటించారు.

### ఇషా కొప్పికర్..- టిమ్మీ నారంగ్



నాగార్జున నటించిన చంద్రలేఖ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఇషా కొప్పికర్.. వ్యాపారవేత్త టిమ్మీ నారంగ్‌తో విడిపోతున్నట్లు ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించారు. 2009లో పెళ్లి చేసుకున్న వీరిద్దరికి ఒక కుమార్తె ఉంది.

### దల్జీత్ కౌర్ - నిఖిల్ పటేల్

బుల్లితెర నటి దల్జీత్ కౌర్ ఆమె రెండో భర్త నిఖిల్ పటేల్ కూడా ఈ ఏడాదిలోనే విడిపోవాలని నిర్ణయించుకున్నారు. పెళ్లి తర్వాత భర్తతో కలిసి కెన్యాలో సెటిల్ అయిన దల్జీత్ కౌర్.. ఇటీవలే ఇండియాకు తిరిగి వచ్చింది. ఆ తర్వాత తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది.

### నటాసా స్టాంకోవిచ్ - హార్దిక్ పాద్య

టిమిండియా క్రికెటర్ హార్దిక్ పాద్య, నటి కం మోడల్ నటాసా స్టాంకోవిచ్ కూడా ఈ ఏడాదిలోనే తన వైవాహిక బంధాన్ని ముగించారు. వీరిద్దరికి కుమారుడు అగస్త్య ఉన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా వీరిద్దరు విడాకుల గురించి సోషల్ మీడియాలో పెద్ద చర్చే నడిచింది.

### రాపర్ చందన్ శెట్టి - నివేదిత గౌడ



శాండల్‌వుడ్‌లో క్యూట్ కపుల్ అయిన రాపర్ చందన్ శెట్టి ,నివేదిత గౌడ విడాకులు తీసుకున్నారు. దీంతో వీరి 4 సంవత్సరాల వివాహ బంధాన్ని ఒక్క డివోర్స్ పేరుతో ముగించారు. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకుని విడిపోయారు.

జెన్నిఫర్ లోపెజ్-బెన్ అఫ్లెక్ హాలీవుడ్ నటీనటులు జెన్నిఫర్ లోపెజ్-బెన్ అఫ్లెక్ విడిపోవడంతో వారి అభిమానులకు షాక్ ఇచ్చారు. ఈ ఏడాది కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ప్రస్తుతం విడివిడిగా జీవిస్తున్నారు. ఈఏడాదిలోనే వీళ్ల పెళ్లి కూడా పెటాకులు అవుతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044